Reg. No.3435/57 Postal Reg. No. H/HD 901/2006-8

# ధర్మసాధని

సాంస్కృతిక, సాంఘిక, ఆధ్యాత్మిక ఆశయములను ప్రచారము చేయు పత్రిక
ఆంధ్రబ్రహ్మ సమాజ పక్షమున 1914 నుండి ప్రచురింపబడుచున్నది.

# DHARMASADHANI

A JOURNAL IN TELUGU & ENGLISH DEVOTED TO SPIRITUAL, MORAL, SOCIAL AND CULTURAL IDEALS, PUBLISHED BY ANDHRA BRAHMO SAMAJAM SINCE 1914

సంపుటి (21) MARCH మార్చి 2017 సంచిక (2)



*Editor* : **Ravi Sankar Banda** *Associate Editor* : **Ch.Keshav Chand**

చిరునామా : హైదరాబాద్ దక్కన్ బ్రహ్మ సమాజ మందిరము, హనుమాన్ టేకిడి, అబిడ్స్, హైదరాబాదు - 500 001.
Address : Hyderabad Dakkan Brahma Samaj Mandir, Hanuman Takedi, Abids, Hyderabad - 500 001.

Telephone : 07093927442, 07093927443

E-mail :info@dharmasadhani.org website : www.dharmasadhani.org

సంపాదక వర్గము :

పంతగడ శేషమ్మ, దాములూరి మధు బిందు, సిలువేరు సుదర్శన్, దేవగుప్తాపు సార్వభౌమారావు

Printed & Published by M. Ajay Gowtham for the Andhra Brahmo Samaj, Hyderabad
Printed at Saptagiri Printing Works, Vidyanagar, Hyderabad - 500 044.

చందా : రూ. 100/- (3 సం॥లకు) పోషకులు ([illegible]) రూ. 500/- విడి పత్రిక :రూ. 10/-

# విషయ సూచిక


| | | | | |
|---|---|---|---|---|
| 1. | సంపాదకీయం | : | బందా రవి శంకర్ | 1 |
| 2. | సృష్టి కర్తతో సంభాషణ | : | డా.జ్యోత్స్న ఇలియాస్ | 3 |
| 3. | The Wonderful Conference At The National Capital | : | Dr Sandya Niyogi | 4 |
| 4. | బ్రాహ్మధర్మము | : | మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ | 8 |
| 5. | మూర్తిపూజ | : | స్వామి దయానంద సరస్వతి | 10 |
| 6. | Umesh Chandra Dutta | : | Prashant | 13 |
| 7. | వసూళ్లు | : | శ్రీ కందుకూరి వీరేశలింగం | 14 |
| 8. | బ్రహ్మర్షి పథము (భగవానుడు – ప్రజాస్వామ్యము) | : | రఘుపతి వెంకట రత్నం నాయుడు | 16 |
| 9. | All India Brahmo Conference 2016 – A Report | : | Melanie P. Kumar | 19 |
| 10. | నేతాజీ సుభాష్ చంద్రబోస్ | : | సిలువేరు సుదర్శన్ | 20 |
| 11. | Bhai Prakash Devji: The Saga Of a Brahmo Missionary In Punjab(Continuation) | : | Dr. Sumanta Niyogi | 21 |
| 12. | సందేశములు, సమాజవార్తలు, విరాళములు | : | | 23 |


బ్రహ్మ సమాజమును శ్రీ రాజా రామ్మోహన్ రాయ్ 1828లో స్థాపించారు. అత్యంత ప్రాచీనములు, సనాతనములైన వేద గ్రంథాలలో వివరించబడిన ఏకేశ్వరోపాసన, సర్వమత సౌభ్రాతృత్వం, హేతుపూర్వక మత దృక్పథం, వసుధైకకుటుంబం వంటి సిద్ధాంతాల సమాహారము మరియు ఈ జీవన విధానమును అనుసరించు వారి సమూహమే బ్రహ్మసమాజం. మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్, బ్రహ్మానంద కేశవచంద్ర సేన్, పండిట్ శివనాథ శాస్త్రి, కందుకూరి వీరేశలింగం పంతులు, బ్రహ్మర్షి రఘుపతి వెంకట రత్నం నాయుడు మొదలైన వారు దీనిని ఎంతో వ్యాప్తి చేసారు.



DHARMASADHANI

# ధర్మసాధని

సాంస్కృతిక, సాంఘిక, ఆధ్యాత్మిక ఆశయములను ప్రచారము చేయు పత్రిక
ఆంధ్రబ్రహ్మసమాజ పక్షమున 1914 నుంచి ప్రచురింపబడుచున్నది.

సంపుటి (21) MARCH మార్చి 2017 సంచిక (2)

సంపాదకీయం

## వేదములు - అపోహలు

- బందా రవి శంకర్

వేదములకు సంబంధించిన రెండు ముఖ్యమైన అపోహల గురించి గత సంచికయందు తెలుసుకొని యున్నాము. కీలకమైన వేదపదముల యొక్క అర్థములను కాలక్రమములో వక్రీకరించుటయే వేదము పట్ల అపోహలు కలుగుటకు అత్యంత ముఖ్య కారణమని పండితుల అభిప్రాయము. వేదపద అర్థముల వక్రీకరణను ఈ క్రింది విధముగా విభజించవచ్చు.

1. ఇంద్ర:, అగ్ని:, రాహు:, కేతు:, సరస్వతీ, లక్ష్మీ, శివ:, శంకర:, రుద్ర:, విష్ణు:, బ్రహ్మ, వైశ్వానర: ఇత్యాది దివ్యమైన పరమేశ్వర నామముల అర్థములను వక్రీకరించడము.

2. యజ్ఞ:, అప:, క్రతు:, రాజతి ఇత్యాది కర్మ సంబంధమైనటువంటి పదముల అర్థములను, మధు, సుర, సోమ: ఇత్యాది జ్ఞాన సంబంధమైనటువంటి పదముల అర్థములను, మరియు అసుర:, దేవ:, ఇత్యాది గుణ సంబంధమైనటువంటి పదముల అర్థములను వక్రీకరించడము.

ఈ సంచికయందు "యజ్ఞము" అను పదము యొక్క నిజమైన అర్థము గురించి, మరియు ఈ పదము యొక్క అర్థము తెలియకపోవుట వలన వేదము పట్ల కలిగిన వివిధ రకముల అపోహల గురించి తెలుసుకొందాము. పరమేశ్వర నామములు మరియు మిగిలిన పదములకు సంబంధించిన అపోహల గురించి రాబోవు సంచికలయందు పరిశీలిద్దాము. సాధారణముగా యజ్ఞమనగానే హోమకుండము, అగ్నిహోత్రము, కర్మకాండ, బలులు ఇత్యాది ఆలోచనలు మనస్సులో మెదులుతాయి. వేదమును అనుసరించి "యజ్ఞము" అనగా ఎల్లరూ అత్యంత శ్రద్ధతో విధిగా ఆచరించవలసిన సత్కర్మ అని అర్థము. యజ్ఞము అను పదము వేదముల యందు కొన్ని వేలసార్లు ఉపయోగించబడినది. వేదముల నుండి యజ్ఞమునకు సంబంధించిన మంత్రములు క్రింద ఉదహరించబడినవి.

**అగ్నిమీళే పురోహితమ్ యజ్ఞస్య దేవ మృత్విజమ్ హోతారం రత్న ధాతమమ్॥ (ఋగ్ - 01- 01 - 01)**

**త్వమగ్నే యజ్ఞానాం హోతా విశ్వేషాం హిత:। దేవేభిర్మానుషే జనే॥ (సామ పూ - 01 - 02)**

**తస్మాద్యజ్ఞాత్సర్వహుతఋుచ: సామాని జజ్ఞిరే। ఛందాఁసి జజ్ఞిరే తస్మాద్యజుస్తస్మాదజాయత॥ (యజు: - 31 - 07)**

**యస్య నేశే యజ్ఞపతిర్న యజ్ఞో నాస్య దాతేషే న ప్రతిగ్రహీతా। యో విశ్వజిద్విశ్వభృద్విశ్వకర్మా ఘర్మం నో బ్రూత యతమశ్చతుష్పాత్॥ (అథర్వ - 04 - 11 - 05)**

"యజ్ఞ:" అను పదము "య", "జ", "ఞ" అను అక్షరముల (పదముల) కలయిక వలన ఏర్పడుచున్నది. "య" అనగా ఎవరైనను (ఎల్లరు), ''జ్ఞ'' అనగా విధిగా పాటించవలసినది, కాబట్టి "యజ్ఞము" అను పదమునకు ఎల్లరు దేశ, కాలమాన పరిస్థితులకు అతీతముగా ఎల్లవేళలా ఆచరించదగినటువంటి, అనుసరించదగినటువంటి మరియు ఎల్లరిని నాశరహితమైన మోక్షపథము వైపునకు నడిపించునటువంటి సత్కర్మ అను అర్థము సిద్ధమగుచున్నది. ఈ యజ్ఞమునే వేదములయందు వివిధ రకముల నామములతో తెలిపినారు. వేద నిఘంటువుననుసరించి యజ్ఞమునకు యజ్ఞ:, వేన:, అధ్వర:, మేధ:, విదథ:, నార్య:, సవనమ్, హోత్రా, ఇష్టి: దేవతాతా, మఖ:, విష్ణు:, ఇందు:,

ప్రజాపతి:, ఘర్మ:, ఇత్యాది పదిహేను నామములు కలవని తెలియుచున్నది. ''జ్ఞ'' ఉండే కొన్ని పదములను పరిశీలించెదము. "ఆజ్ఞ" అనగా "అన్ని విధములా పాటించవలసింది", "విజ్ఞ" అనగా "వివిధ సందర్భములకు తగిన విధముగా అనుసరించవలసిన అన్ని పద్ధతులు", "ప్రజ్ఞ" అనగా "మోక్ష ప్రాప్తికై విధిగా అనుసరించవలసిన బ్రహ్మధర్మ నియమములు". ఈ అర్థములను పరిశీలించినచో అక్షరముల (పదముల) అమరికల వల్ల పదము యొక్క అర్థము కొంత వేరయినా "జ్ఞ" అను పదము యొక్క అర్థము మాత్రము ''విధిగా పాటించవలసినది'' అని అవగతమగుచున్నది.

యజ్ఞము ఐదు రకములని వేదముల యందు తెలుపబడింది. అవి బ్రహ్మయజ్ఞము, దేవయజ్ఞము, భూతయజ్ఞము, పితృయజ్ఞము మరియు సామాజికయజ్ఞము. బ్రహ్మయజ్ఞము అనగా సర్వకాల సర్వావస్థలయందు సృష్టి, స్థితి, లయకారుడైన పరమేశ్వరుడిని ఆరాధించుట దేవయజ్ఞము అనగా ప్రకృతిని, పర్యావరణమును పరిరక్షించుట, పరిశుభ్రముగా ఉంచుట, భూతయజ్ఞము అనగా తోటి ప్రాణుల ఆకలిని తీర్చుట, జీవనోపాధిని కల్పించుట, వైద్య సహాయమును అందించుట, పితృయజ్ఞము అనగా తల్లిదండ్రులను, పెద్దలను, ఆచార్యులను గౌరవించుట, తోటి మానవుల యెడల దయ, కరుణ కలిగియుండుట, సామాజికయజ్ఞము అనగా సమాజములో దాగి ఉన్న వ్యభిచారము, తాగుడు, జూదము, అవినీతి మొదలగు అన్ని రకముల దురాచారములను పూర్తిగా నిర్మూలించుటకు కృషి చేయుటయని అర్థములు కలవు. పరమేశ్వరుడు సృష్టి, పోషణ, స్థితము ఇత్యాది మహద్యజ్ఞములను అత్యంత శ్రద్ధతో నిర్విరామముగా నిత్యము ఆచరించుచు, సర్వలోకములకు హితము చేయుచున్నాడు. కావున యజ్ఞములను ఆచరించుటయందు ఎల్లరు అపోహలు, భయములు, సంశయములు ఇత్యాది అన్ని రకముల భావదారిద్ర్యములను వీడి ఎల్లవేళలా పరమేశ్వరుడినే ఆదర్శముగా స్వీకరించుచు లోక కళ్యాణమునకై ప్రయత్నించవలెను. ఈ విషయములను క్రింది వేద శ్లోకము సమర్థించుచున్నది.

**తస్మాద్యజ్ఞాత్సర్వహుత: సంభృతం పృషదాజ్యమ్।**
**పశూంస్తాంశ్చక్రే వాయవ్యానారణ్యా గ్రామ్యాశ్చయే॥**

**(యజు:31:6)**

**తాత్పర్యము:** పరమేశ్వరుడు పశువులను, మొక్కలను మిక్కిలిగా సృష్టించటం ద్వారా మనిషికి పాలు, పెరుగు, కూరగాయల వంటి బలము మరియు పుష్టినిచ్చు ఆహార పదార్థాలను ఏర్పాటు చేశాడు. ఆయనయే అన్ని రకములైన పశువులను గ్రామములో నివసించు వాటిని, వన్యమృగములను మరియు గాలిలో నివసించు సూక్ష్మక్రిములని, నీటిలో నివసించు వాటిని అన్నింటినీ చక్కగా ఉత్పన్నం చేశాడు. అన్ని రకములైన జీవులను ఉత్పన్నము చేయుటయే కాక వాటికి కావలసిన ఆహార వ్యవస్థలను కూడా ఏర్పాటు చేసి వాటన్నింటినీ పోషించుచున్నాడు. అట్టి పరమేశ్వరుడిని గురించి జనులెల్లరు ప్రథమముగా, తప్పనిసరిగా తెలుసుకొని ఆయననే అనుసరించవలెను మరియు ఆయననే ఆరాధించవలెను.

పై విషయములను బట్టి వేదములయందు యజ్ఞము గురించి ఎంతో స్పష్టముగా తెలుపబడినదని అవగతమగుచున్నది. కాని ఇందుకు విరుద్ధముగా కొన్ని వేదబాహ్య గ్రంథములయందు, కొంతమంది కుహనా పండితులు కాలక్రమములో యజ్ఞమునకు గల అర్థమును వక్రీకరించి ప్రజలను పెడద్రోవ పట్టించారు. అందుకనే ఆర్య సమాజ స్థాపకులు, వేదవేదాంగ పండితులైన స్వామి దయానంద సరస్వతి గారు "ఉవ్వటుడు, సాయణుడు, మహీధరుడు ఇత్యాది కవులు వేదాంగములను అనుసరింపక రచించిన వేద విరుద్ధమైన వ్యాఖ్యానాలను" ఖండించారు. "అశ్వమేధ యజ్ఞమును" విపులముగా పరిశీలించిన ఎడల పై విషయములు స్పష్టమగును. "అశ్వము" అనిన గుర్రము అని అర్థము, యజ్ఞము అనిన విధిగా ఎల్లరు ఆచరించవలసిన సత్కర్మ అని అర్థము కలదు. "అశ్వమేధ యజ్ఞము" అనిన గుర్రము వలె అమిత బలమును, చంచల స్వభావము గల మనస్సును, ఇంద్రియములను, అరిషడ్వర్గాది అంత: శత్రువుల బారి నుండి నిగ్రహించుకొనుచు, సత్కర్మలను ఆచరించుటకు ప్రతి మనిషి నిత్యము చేయవలసిన ప్రయత్నము అని అర్థము. ఇవే విషయములను ఈ క్రింది వేదశ్లోకము కూడా ధృవ పరచుచున్నది.

**అశ్వం న త్వా వారవన్తం వన్దధ్యా అగ్నిం నమోభి:।**
**సమ్రాజన్తమధ్వరాణామ్॥**

**(సామ:పూర్వ:1:17)**

**తాత్పర్యము:** గుర్రముల వలె చంచలములు, మిక్కిలి బలము కలిగిన ఇంద్రియములను, మనస్సును అరిషడ్వర్గాది అంత: శత్రువుల బారిన పడకుండా రక్షించుకోవలెనన్నచో, ప్రశస్తమైన రీతిలో శత్రువులను నాశనమొనర్చు సర్వోత్తమ ప్రకాశ స్వరూప పరమేశ్వరుని పట్ల అచంచల విశ్వాసముతో, అత్యంత శ్రద్ధతో ఆయనను నిత్యము ప్రార్థించ వలెను.

కాని ఇందుకు పూర్తి విరుద్ధముగా "అశ్వమేధ"

మనిన కొన్ని వేదబాహ్య గ్రంథములయందు "గుర్రమును బలి" ఇచ్చుట అను అర్థమును తెలిపియున్నారు. ఈ గ్రంథముల యందు అశ్వమేధ యజ్ఞము గురించి వక్రీకరించబడిన విషయములు క్రింది విధముగా తెలుపబడినది. "బలి ఇవ్వదలచిన గుర్రమును నీటితో అభిమంత్రించి, రాజ్యానికి ఈశాన్య దిశలో సంవత్సర కాలము పాటు తిరుగుటకు విడువ వలెను. ఈ గుర్రమును ఎవరైనా ఆపినచో అతనిని మహాపాపిగా పరిగణించి పాప పరిహారముగా ఒక కుక్కను బలి ఇవ్వవలెను. గుర్రము తిరిగి రాజ్యము చేరిన తరువాత దానిని వివిధ రకముల ఆభరణములతో అలంకరించి బలి ఇవ్వవలెను. ఈ యజ్ఞములో గుర్రముతో పాటుగా వివిధ రకముల సుమారు 600 జంతువులను బలి ఇచ్చేవారు." చరిత్ర యందు పుష్యమిత్రుడు, సముద్రగుప్తుడు, దశరథుడు, యుధిష్ఠిరుడు ఇత్యాది మహారాజులు ఈ అశ్వమేధ యజ్ఞమును ఆచరించినారని తెలిపియున్నారు. కానీ ఇట్లాంటి హేయమైన విషయములు వేదముయందు ఎచ్చటను తెలుపలేదు. కొంతమంది స్వార్థపరులు కల్పించిన వేద విరుద్ధమైన ఇట్టి ఆచార వ్యవహారముల వలన ప్రజలకు వేదములంటే భయము, సంశయములు, అపోహలు కలిగినవి. కావున యజ్ఞమనగా జంతుబలులు, కర్మకాండ ఇత్యాదులు కాదని, పరమేశ్వరుని ప్రీత్యర్థము లోక కళ్యాణము కొరకు ఆచరించు సత్కర్మయని గ్రహించి ఎల్లరు నిత్యము పంచ మహా యజ్ఞములను ఆచరించవలెను. ✦

# సృష్టి కర్తతో సంభాషణ

**- స్వేచ్ఛానువాదం : డా.జ్యోత్స్న ఇలియాస్**

జవాబు - ఎదుటివారి భావస్పందనలను, నీకు కలిగినట్లు భావించి, అనుభవరీత్యా, వారి మనోగతాన్ని అర్థం చేసుకోవడం గురించి నేను నీకు చెబుతున్నాను.... గుర్తుంది కదూ?

ప్రశ్న - గుర్తుంది....

జవాబు - జీవితనాటకంలోని ఆ అంకంలో, నీ భావాలని వర్ణించడం నీకు సాధ్యంకాని పని..... అది కేవలం అనుభవించటం వల్ల తెలిసే ఒక మానసికస్థితి, ఈ దశలో, నీ జీవితంలోని వివిధ సంఘటనలను, అనుభవాలను పునశ్చరణ చేసుకొనే అవకాశం నీకు లభిస్తుంది.... భయ సందేహాలకు తావులేకుండా నీ వర్తమాన జీవితాన్ని అర్థం చేసుకొనే ఆస్కారం లభిస్తుంది. మంచి, చెడు అనే భేదాలకు అతీతంగా, నిన్ను నువ్వు అర్థం చేసుకునే వీలు కలుగుతుంది. నిన్ను నీవు తెలుసుకుని, ఇకపై నీ ప్రస్థానమార్గం, ఎలా ఉండాలన్నది నీకు నీవే నిర్ణయించుకొనే పరిపక్వత పొందిన దశ ఇది....

మీలో పలువురు, మళ్ళీ ఇక్కడికే, భూలోకానికే రావాలని నిర్ణయించుకుంటారు. పరిపక్వత పొందిన అనంతరం, మీరు ఎటువంటి అనుభవాలను పొందాలనుకుంటారో, వాటికి అనుగుణమైన జీవితాన్ని ఎంచుకొని, మళ్ళీ ఇక్కడికే రావాలని కోరుకుంటారు.

బహుకొద్ది మంది మాత్రం, మళ్ళీ ఇక్కడికి తిరిగి రావాలనుకున్నప్పటికీ, వారి లక్ష్యం భిన్నంగా ఉంటుంది. పరిపక్వత సాధించిన తరువాత, మళ్ళీ తిరిగి వచ్చి, ఇతరులకు మార్గదర్శకులుగానో, సహాయకులుగానో, ఉండాలని భావిస్తారు. అట్టి వారిని మీరు చూసిన వెంటనే గుర్తిస్తారు వారు ప్రత్యేక లక్ష్యసాధన కోసం జన్మనెత్తి వచ్చారని...వారి జీవితానుభవాలు పూర్తి అయినప్పటికీ, మళ్ళీ జన్మించి ఉపదేశములు, మార్గదర్శకులుగా సాటివారికి సహాయం చెయ్యాలన్న ఉదాత్త ఆశయంతో జన్మించిన వారని చూడగానే తెలుస్తుంది. వారికి పొందవలసిన అనుభవాలేమీ ఇక లేవు. ఇతరులకు సహాయం చెయ్యడమే వారికి జీవిత పరమావధి అందులోనే ఆనందం వుంటుంది. ఇటువంటి వారు కొందరు నీకూ తెలిసివుండవచ్చు. నీవు వారిని చూసి వుండవచ్చు...

ప్రశ్న- నేనూ అటువంటి వ్యక్తినేనా?

జవాబు - కాదు, నువ్వు నన్ను ఈ ప్రశ్న అడిగావు అంటే నీవు ఆ దశకు చేరుకోలేదనే అర్థం, ఇది అడిగి తెలుసుకోవలసిన ప్రశ్న కాదు .... అడగకుండానే నాకు తెలిసేది.

కానీ మిత్రమా, ఈ జీవితంలో నీవు నా దూతవి .... నా వార్తాహరుడివి... ఒక సాధకుడివి.. సత్యసంధుడివి కాకున్నా, సత్య ప్రియుడివి ఒక జీవిత కాలానికి ఇది చాలు... కదూ?

ప్రశ్న - చాలు.... కానీ ఇంతకన్నా ఎక్కువ నేను ఆపేక్షించకూడదు అంటావా?

జవాబు- ఆక్షేపించవలసిందే దానిని అందుకోవలసిందే.... ఎవరు కాదనగలరు..... అదే కదా నీ తత్వం?... ప్రగతిని, పురోగతిని ఆశించడం దైవ లక్షణం, కనుక, ఆపేక్షించు; సాధించు.

మన సంభాషణ క్రితంసారి ఎక్కడ ప్రారంభ

మయిందో, అక్కడికే వస్తున్నాను. నీ ప్రశ్నకి సూటిగా సమాధానం చెబుతున్నాను.

జీవితంలో నీకు ఏం చెయ్యాలి అనిపిస్తుందో ఆ పని చెయ్యి .. ఆ ఒక్క పనే చెయ్యి.... మరింకేదీ చెయ్యకు... జీవితకాలం క్షణక్షణానికీ తరిగిపోతోంది... వృధాచేసేందుకు నీకు ఇంక సమయం లేదు. కడుపు నింపుకొనేందుకు, నీకు నచ్చని పని చేస్తూ ఇంకా ఎంత కాలమని ఉంటావు?... బ్రతకడానికి ఆ పని చేస్తూ,.... నచ్చని పనులు చేస్తూ, అనుక్షణం చస్తూ బ్రతకడం ఉచితం కాదు.

అదిగో, మళ్ళీ నీ మొహంలో ప్రశ్నార్థకం కనిపిస్తోంది.... నా కుటుంబం, నా పిల్లలు - వారిని ఏం చెయ్యాలి?... వాళ్ళ బాధ్యత నాదేకదా మరీ - అనుకుంటున్నావ్... చెబుతాను-

నీ శరీరంతో నువ్వు చేసే పనులు - భౌతిక జగత్తులో నీవు చేసే పనులు మాత్రమే నీ జీవితం అని నువ్వు అనుకుంటే, నీవు నీ ఉనికికి కారణాన్ని మరచిపోయావన్న మాట.... ఈ లోకంలోకి నీవు ఎందుకు వచ్చావన్నది విస్మరించావన్నమాట... ఆ పనులన్నీ చేసినా, ఉదరపోషణార్థం నీకు నచ్చని పనులే చేయవలసి వచ్చినా - వాటితో పాటుగా, నీకు నచ్చిన, నీకు అత్యంత ప్రియమైన పని ఏదైనా సరే - అది కూడా చేస్తుండు. నీకు పూర్తి సంతృప్తినిచ్చి, నీ అసలుతత్త్వాన్ని వ్యక్తంచేసే పని ఏదైనా సరే - తప్పకుండా చెయ్యి... అటువంటి పనికూడా చేస్తూవుంటే, నీకు నీ కుటుంబంపట్ల కోపం రాదు... నీవు "ఉద్యోగం చేసి ఉద్ధరిస్తున్న" నీ వారి పట్ల అక్కసు కలగదు... కేవలం ఈ కుటుంబం కోసం మనసుచంపుకొని నేను మనుగడ సాధిస్తున్నాను అనే భావం కలుగదు. వారిని చూసినపుడు ఉక్రోషం రాదు.

భౌతికంగా నీవు చేసే పనులను లోకువ కట్టడం కాదు, అవి అన్ని అవసరమైనవే, ముఖ్యమైనవే... అవి నీ చిత్త స్థాయిని ప్రతిబింబించే దర్పణాలు.... నిర్దేశించిన ఒక స్థాయిని అందుకొనేందుకు సోపానాలు కావు.

నిజం చెప్పాలంటే - ఆనందం అనేది ఏదైనా పనిచేసినపుడు కలిగే ప్రతిఫలం కాదు.... అది ఒక మానసిక స్థితి... ఆనందంగా ఉంటేనే ఏదైనా పనిని చెయ్యగలవు. ఉదారంగా ఉండాలని నీవు ఏ పనీచెయ్యవు. నీలో ఔదార్యం ఉంటేనే నీవు ఏ పనినైనా చెయ్యగలవు. అన్ని వేళలా అప్రమత్తంగా, పూర్తి ఎరుకలో ఉన్నవారికి - వారి భావాలకు అనుగుణంగా పనులు జరిగిపోతుంటాయి. నిద్రావస్థలోనో, సగం నిద్రపోతూనో ఉండేవారు - ఏదైనా పనిచేస్తేనే పూర్తి మెలకువ వస్తుందని పొరబడుతుంటారు. సదా జాగరూకుడవై ఉండు చిరంజీవీ అని దీవించమంటావా? అది నీ చేతిలోనే ఉంది. మళ్ళీ కలుద్దాం....

**- నీల్ డోనాల్డ్ వాల్ష్ - ఆంగ్ల రచన**

**- "కన్వర్ సేషన్స్ విత్ గాడ్"**

**- సశేషము ✧**

# The Wonderful Conference At The National Capital

**- Dr Sandya Niyogi**

The 126th Session of the All India Brahmo Conference at New Delhi was such a wonderful event that it will always remain fresh in our memory. Nearly 100 delegates came from various parts of India, the number being not so large considering the usual attendance in previous conferences except a few. I am sorry to say that there was only one delegate from AP, the ever youthful Mr. Himakar Tata and none from Assam, and the number of delegates from W. Bengal and Orissa was much lower than usual. But we all were happy that after a gap of few years Karnataka was represented and their delegation included devoted Brahmos like Mr. W.P. Krishna, Mr. C.N.Raju, Mr. and Mrs. Jeevan Kumar. It was pleasant to see a good number of delegates from Maharashtra which included devoted Brahmos like Prof. Dilip Joag and Dr. Sushma Joag, Ms. Malavika Nagarkar, who was the President of this session of the Conference, Mr. Milind Nagarkar and Mr. Ashis Basu. It is also heartening to note that a good number of delegates came from the Himalayan Brahmo Samaj, Shimla, while, as usual, M.B.B. Samaj, Indore, was well represented.

The most remarkable point is that we all met at Rammohun Roy Memorial, Hall, which had been solemnised as a

venerable seat of the Brahmo Movement by revered personalities like Bhai Sitaram, P.C. Lal and S.K. Das. We very much missed Mr. Subas De, the former Secretary of the Brahmo Conference who could not attend due to illness. May god bless him with good health so that we can feel the pleasure of his company at the next conference at Balasore, Orissa. We also very much missed Dr. Rajyalakshmi of Kakinada, who had been our guiding spirit and inspiring force for so many decades. She was seriously ill, and during the Conference itself we were deeply sad to hear that her condition was very serious. Eventually on 24th November, to our utmost shock, she left us for her heavenly abode. May her soul rest in eternal peace. Her contribution to the Brahmo Samaj is immeasurable. She served as the President of the Brahmo Conference for many years and efficiently organised two sessions of the Conference at Kakinada.

The Conference was successfully thanks to the hard work done by a sincere and active group of workers led by Mr. Sanjoy Chanda and Mr. Arup kumar Das, the President and Secretory respectively Of the Brahmo Samaj, Delhi and included Mr. Ranabir Mitra, Mr. Debasish Guha Niyogi, Mrs. Gopa Chanda, Mr. Arnab Das, Ms. Priyanjali Mitra, Ms. Rimi Das and others. Mr. Saurav De, The secretary of the Brahmo Conference, provided necessary guidance in the smooth proceeding of the Conference. It was a wonderful feeling to meet MS. Ranjana Ray, the great Brahmo lady of Delhi. Who worked hard to spread education to children of poor and downtrodden families. She was very active when the Conference was last held at New Delhi way back in 1990. This time too in spite of having physical difficulties, she was present at the Conference. We were proud to, meet such a venerable person.

All functions, divine services, lectures, debates, discussions and cultural shows took place at the Rammohun Memorial Hall. It is a fascinating hall with a sprawling and attractive compound around it. As Brahmos, we felt immensely proud that such a well organised Samaj with well-constituted executive committee and board of trustees exists in the national capital. The hall, the front-yard and backyard were beautifully and artistically decorated, thanks to the tireless involvement of Mr. Debasish Guha Niyogi. The dining zone was made in the back-yard with excellent arrangements.

DAY ONE- 12.11.2016. The day began with Flog Hoisting by the Conf. President Ms. Malavika Nagarkar. Mr. Asish Basu did a short prayer and Ms. Amrita Mitra and group presented devotional songs. It was a nice opening of the Conference. It was followed by tea, breakfast and registration. This was indeed a wonderful experience, because we met and renewed our ties with known friends, and more happily many new first timers came with whom we could build up ties of friendship. Everyone was in joyous mood that is what we gather for. Then all delegates and invited guests gathered at the Hall, Which was nicely decorated and was possessed of most modern stage craft and light arrangement. The first Brahmopasana was done by Mr. Mahendra Tayade of Indore and devotional songs were presented by the Indore group. It created a good impact on the houseful of audience.

Then came the Inaugural Function. Mr. Sanjoy Chanda welcomed the guests

and delegates. Ms. Malavika Nagarkar delivered the President's Address. It was a highly scholarly speech and the audience listened to her with rapt attention. She highlighted the achievements of the Samaj and also regretted its declining role and dwindling popularity. Then Mr. Saurav De presented the Secretary's report. After this the Chief Guest, Dr. Uma Tuli , who has earned a country-wide reputation as the founder and managing secretary of the Amar Jyoti Memorial Trust. Her speech was heart-touching and inspiring. She elaborately narrated the great work done by the Trust in providing shelter and education to thousands of deprived and physically challenged children. Many of the children who began as hopeless later became established in life, thanks to the efforts of the dedicated teachers of the schools run by the Trust. The Brahmo Samaj, Delhi, and Mrs. Gopa Chanda was also involved with her work. Dr. Tule also released the Conference Souvenir. It is a nicely edited and attractively printed Souvenir with scholarly articles and valuable photos, thanks to Mr. Arnab Das, Ms. koninika Roy and Ms. Amrita Das. The function was enlivened by the culture programme of songs and dances presented by the school students of the Trust. The audience encouraged them with thunderous cheers and clappings.

After a delicious and sumptuous lunch, the delegates gathered in the Hall for the three meetings — The Brahmo Conference Executive Committee meeting, The CCBS meeting and the Annual General Body meeting. The BCEC meeting was presided over by Prof Dr. Dilip Joag, the CCBS Meeting by Mr. W.P. Krishna, and the AGM meeting by Prof Dr. Sumanta Niyogi. The heartening features of all the meeting was that all were well-attended and members took keen interest in the problems and future role of the Brahmo Samajes and the Brahmo Conference. Everyone was happy at the revival of the CCBS, thanks to the efforts of Mr. W.P.Krishna and Mr. C.N. Raju. The general consensus was that the CCBS must work to bring closer to the Brahmo Samajes of India and help the cash-starved Samajes to rebuild themselves. Mr. Raju presented accounts of the CCBS. In the EC meeting Mr. Saurav De presented the BC report and accounts. The AGM meeting unanimously decided that the next venue of the Conference in 2017 will be Baleshwar, Orissa. The HBS, Shimla too was an applicant, but it was tentatively, decided that Shimla may be the venue in 2018.

It was followed by a very lively and thought-provoking debate on "Being ritualistic goes against the essence of spiritualism", in which about nine persons participated. Ms. Priyanjali Mitra moderated the debate. Ms. Gargi Chakraborty, Mr. Ashish Basu and some youth gave impressive account of themselves through arguments and counter-arguments. After this Prof. Sumanta Niyogi in a speech paid homage to the solemn memory of Bhai Prakash Dev, a highly revered Brahmo leader of Punjab and the Guru of Bhai Sitaram, the founder of the Brahmo Samaj of Delhi. Prof. Niyogi elaborated on how the saga of Prakash Devji's struggle, sacrifice and service for the cause of the Brahmo Movement is exemplary and inspirational. The cultural programme in the evening was amazing. The 'Nitryopasana' in Bharata Natyam dance form performed by the talented and gifted girls from Pune with

colourful gorgeous costumes, amazing grace and movement, thanks to the effort of Ms. Anurada Shinde of Pune Prarthana Samaj, Kept the audience spellbound. Then came the fantastic drama 'Court Martial', directed by Mr. Aravind Gaur, with brilliant performances by the young boys and girls, and it kept the audience glued to their seats.

DAY TWO 13-11-2016: The day began with heart-touching Baitalic by Ms. Amrita Mitra and Ms. Mahua Pramanik and group. It was followed by Brahmopasona by Mr. sanjoy chanda, and the devotional songs rendered by Mr. Sanjoy Sarkar and group. The Upasana was so profoundly thoughtful but delivered in such a simple that the packed hall listened to with rapt attention. The devotional songs by Mr. Sarkar and local artists was also an unforgettable experience.

This was followed by the prestigious item of the Conference, — a symposium on 'Confluence of Religion : Towards spirituality' in which the eminent scholar and educationist Dr. Sayeeda Hamid spoke on Islam, The learned Bishop of Delhi's St Colomba's Catholic Church spoke Christianity, the learned Swami Shastragyananada of the Ramakrishna Vidya Mandir , Kolkata, spoke on Hinduisam and Prof. Sumanta Niyogi spoke on Brahmoism. Dr. Sumitra Mohanty of Delhi University presided. All speakers conveyed the message that all religions attain the eternal spiritual confluence, spoken of by Rammohun that "the service of man is the service of God". So the Religion of Man should be based on human love, care for the poor, deprived and suffering ones and avoidance of conflict, hatred and violence. It was a wonderful session and each speaker was heard with rapt attention and tremendous curiosity by the large audience. Mr. Milind Nagarkar distributed momentoes to the speakers.

This was followed by a seminar on 'universalism and Social Equality : Relevance of the Brahmo Samaj Today' in which papers were presented by Dr. Ketaki Goswami (nicely done with PPP), Ms. Kalyanmoyee Chattopadhyay, Mr. Asish Basu and Ms Gargi Chakraborty. All speakers put emphasis on the point that the Brahmo Samaj is as relevant today as its immortal founder Rammohun Roy. It was followed by Sangeetopasana presented by Mr. Supratim Chakraborty and group from Kolkata. Prof Dr. Sucheta Dutta very well conducted the divine service, and Mr. Supratim Chakraborty, Mr. Manojit De, Ms. Ellora Chakraborty and others presented devotional songs. A pleasant surprise of the session was the appearance of Mr. Babul Supriyo, a Union Minister and Bollywood celebrity, with his family and his mesmerising rendering of "Dhyay jeno morsakal bhalobasa, probhu tomar pane, tomar pane, tomar pane' drew repeated cheers.

Then took place a panel discussion on Jawaharlal Nehru's significant observation, "Though a microscopic minority, Brahmo Samaj has had a big impact on Indian society". Ms. Gargi Chakraborty was the moderator. Mr. Milind Nagarkar, Prof. Dilip Joag, Mr. Asish Basu, Mr. Himakar Tata, Ms. Sneha Itihasa, Ms. Kalyanmoyee Chattopadhayay, Mrs. S. Chatterji and Prof. Sumanta Niyogi participated. The presentations were lively and all agreed on the point that though the Brahmo Samaj bequeathed precious legacy to the

posterity in India in every field, its present – day activities show lack of dedication and commitment towards reformist and developmental activities, which regrettably puts its survival in doubt.

There was a formal closing ceremony, where several delegates thanked the organisers for the excellent arrangements and delicious food. Then Mr. Saurav De took the Conference Flag from Mr. Arup K. Das and handed it to the delegate from Balasore. Mr. Arup K. Das moved the vote of thanks. It was followed by a cultural function in the evening. The ghazals presented by Ms. Agarwal impacted the audience. A highly artistic and sophisticated dance drama was presented by the local artists which will be remembered by the audience for a long time. It was directed by Ms. Anusree Bonnerji. Thus ended the Conference. Delegates came with smile and they returned with smile and worth cherishing memories. Hats off to the organisers.

**గమనిక:**

ధర్మసాధనిలో మహర్షి మహోపదేశములు శీర్షికన శ్రీ దేవేంద్రనాథ్ ఠాగూర్ గారు రచించిన మహోపదేశముల ప్రచురణ జనవరి 2017 సంచికతో పూర్తి అయినది. ఈ సంచిక నుండి మహర్షి గారు రచించిన బ్రాహ్మధర్మము అను గ్రంథము యొక్క తెలుగు అనువాదమును ప్రచురించుచున్నాము.

మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ గొప్ప హిందూ తత్వవేత్త, మత సంస్కర్త, ఉన్నతమైన విలువలు, ఉత్తమమైన ఆధ్యాత్మిక భావనలు కలిగి ఉన్న మహనీయులు. ఆయన భగవంతుని తత్వములను, నియమములను చక్కగా అర్థము చేసుకొని ఆచరించిన పరమయోగీంద్రులు. పరమేశ్వరుని అనుగ్రహము వలన నదీ ప్రవాహము వలె ఆయన మనస్సులో ప్రకాశించిన ఆధ్యాత్మిక సత్యములను ఉపనిషద్ శ్లోకముల రూపములో రచించినటువంటి ఉత్తమమైన గ్రంథము **"బ్రాహ్మ ధర్మము".** ఈ అమూల్యమైన గ్రంథరాజము 1848వ సంవత్సరములో వ్రాయబడింది. దీనిలో రెండు ఖండములు, దాదాపుగా మూడు వందల శ్లోకములు గలవు. ప్రథమ ఖండములోని పదునాలుగు అధ్యాయములు ఆధ్యాత్మిక విషయములను తెలుపగా చివరి రెండు అధ్యాయములు నైతిక విలువలు తెలుపును. ద్వితీయ ఖండములోని పదహారు అధ్యాయములు ధర్మజీవనము యొక్క ప్రాముఖ్యతను ప్రశంసించుచు, ధర్మజీవనమును ఎన్నడు పరిత్యజించరాదని హెచ్చరించును. ధర్మమొక్కటే ఎప్పటికి విడువని ఆత్మబంధువని కావున మనిషి తనకు తాను సహాయము చేసుకొనుట కొరకు మరియు పరులను ఉద్ధరించుట కొరకు ధర్మమును ఆచరింపవలెనని ప్రబోధించును.

# బ్రాహ్మధర్మము

## ప్రథమ ఖండము - మొదటి అధ్యాయము

**- మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్**

**1. మూలము (శ్లోకము):**

**ఓమ్ బ్రహ్మవాదినో వదన్తి.**

**(తైత్తి. 3-వల్లి, 1-అను.)**

**పదార్థము:-**

ఓమ్ = ఓమ్, బ్రహ్మవాదిన: = బ్రహ్మవాదులు, వదన్తి = చెప్పుచున్నారు.

**తాత్పర్యము:** బ్రహ్మవాదులు చెప్పుచున్నారు.

**వ్యాఖ్యానము:** బ్రహ్మజ్ఞానమనెడు దివ్య ప్రకాశము సమస్త మానవుల యొక్క హృదయముల యందు ఉంచబడింది. అందరి ఆత్మలయందు భగవంతుని యొక్క అనంత మంగళభావము తుడిచివేయుటకు వీలుగాని అక్షరములలో వ్రాయబడి ఉన్నది. అతడు శుద్ధమైన తన మంగళ స్వరూపమును సకల భౌతిక పదార్థములందు, మానవుని మనస్సునందు ముద్రించాడు. విశ్వంలో గల పదార్థములను అధ్యయనము చేయుట ద్వారా మనస్సులోని బ్రహ్మజ్ఞానమును ప్రజ్వలింపజేసి పరమేశ్వరుడిని తెలుసుకోగలుగుతాము. ధన్యాత్ములు, సద్బుద్ధి గలవారు, పాపరహితులు, సాధనాతత్పరులు అయిన ఏ మహాత్ములైతే పరబ్రహ్మమును తెలుసుకొనగలిగినారో వారే "బ్రహ్మవిదులు". ఇట్లు ఆయనను తెలుసుకొని ఇతరులకు ఎవరు బోధించెదరో వారే

"బ్రహ్మవాదులు". బ్రహ్మవిదుడుగాని, బ్రహ్మవాదిగాని అగుటకు దేశముతో గాని, కాలముతో గాని, జాతితో గాని పనిలేదు. సకల దేశములలో ఉన్న బ్రహ్మవాదులకు పరబ్రహ్మమును గూర్చి బోధించుటకు అధికారము కలదు. భారతదేశము నందలి బ్రహ్మవాదులగు ప్రాచీన ఋషులు ఉపదేశించినట్టి సమస్త యథార్థతత్వములు, ఆత్మప్రత్యయసిద్ధములగు సత్యములు ఈ బ్రాహ్మధర్మము యొక్క ప్రథమఖండమునందు సమకూర్చబడినవి. అందు వలననే ప్రప్రథమముననే "బ్రహ్మవాదులు చెప్పుచున్నారనే" వాక్యము గలదు.

**వివరణ:** పై వాక్యముతో బ్రాహ్మధర్మ గ్రంథమును ప్రారంభించుట సమంజసము. ఇందు చెప్పబోవు అభిప్రాయములు ఏకేశ్వరుని యందు విశ్వాసముగల వారి అభిప్రాయములని ఇది సూచించుచున్నది. బ్రాహ్మధర్మములోని భావములు సకల దేశములలోను, సకల యుగములలోను గల ఏకేశ్వర విశ్వాసుల యొక్క పరిపక్వాభిప్రాయములని మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ గారి ఉద్దేశ్యము. వేదము యందు కూడా ఇదే విధముగా చెప్పబడింది.

**2. మూలము (శ్లోకము):**

**యతో వా ఇమాని భూతాని జాయన్తే**
**యేన జాతాని జీవన్తి, యత్ ప్రయన్త్యభిసంవిశన్తి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మ. (తైత్తి. 3-వల్లి, 1-అను.)**

**పదార్థము:-**

యతోవా = దేనినుండి, ఇమాని = ఈ, భూతాని = భూతములు, జాయన్తే = పుట్టుచున్నవో, జాతాని = పుట్టినవి, యేన = దేని చేత, జీవన్తి = జీవించుచున్నవో, యత్ = దేనిని గూర్చి, ప్రయన్తి = తిరిగిపోవుచున్నవో, అభిసంవిశన్తి = (దేనియందు) ప్రవేశించుచున్నవో, తత్ = దానిని, విజిజ్ఞాసస్వ = చక్కగా తెలిసికొనుటకు కోరుకోండి, తత్ = అదియే, బ్రహ్మ = బ్రహ్మము.

**తాత్పర్యము:** ఎవరి నుండి ఈ సమస్త భూతములు ఉత్పన్నము అగుచున్నవో, ఉత్పన్నములై ఎవరి మూలమున జీవించి ఉండగలుగుచున్నవో, ప్రళయకాలమున ఎవరి వద్దకు పోవుచున్నవో, పోయి ఎవరిలో ప్రవేశించుచున్నవో అతడే బ్రహ్మము. అతనిని తెలిసికొనుటకు అభిలషింపుము.

**వ్యాఖ్యానము:** ఎవరి నుండి స్థావరజంగమమగు సమస్తము ఉత్పన్నమయ్యెనో, ఎవ్వని ఆశ్రయమువలన సమస్తము సంరక్షింపబడుచున్నదో, ఎవ్వరు తలచుకొన్న ఎడల అందులోని ఒక అణువయినను మిగిలి ఉండదో అతడే బ్రహ్మము; అతడే సత్యము; అతడే మన ప్రభువు. సర్వ శక్తిమంతుడగు ఆ పరమేశ్వరుడు సత్య ప్రియుడు; సత్య సంకల్పుడు. అతడేమి సంకల్పించినచో అదియే అగును. సమస్త పదార్థములు అట్టి పూర్ణపురుషుని నుండే ఉద్భవించి, ఆయన నుండే తమ యొక్క విభిన్నమైన శక్తులను పొందుచున్నవి. ఆయన వానిని నాశనము చేయదలచినచో అట్టి సమస్త పదార్థములు అన్నీ తమ తమ శక్తులన్నింటితో తిరిగి ఆయననే చేరి ఆయన యందే లయమగును. వాని యొక్క అవశేషం కూడా ఎక్కడా కనిపించదు. పరమేశ్వరుడొక్కడే సృష్టి, స్థితి, లయకర్త. మనకు కొన్ని వస్తువులు లభించినచో వాని గుణములు, ఉపయోగములు తెలుసుకొని వాటన్నింటిని కలిపి ఒక అపూర్వమైన యంత్రమును తయారు చేయగలుగుతాము, అంతే గాక దానిని మనము విడదీయగలుగుతాము, నాశనము కూడా చేయగలుగుతాము. కాని మనము ఒక ఇసుక రేణువునైనా సృష్టించలేము. నాశనము చేయలేము. సృష్టి, స్థితి, ప్రళయశక్తి ఒకే ఒక్కడు, అద్వితీయుడు అగు ఆ పరమేశ్వరుని యందే గలదు.

**వివరణ:** ఉపనిషత్తులను రచించిన ఋషీశ్వరులు భగవంతుని తత్త్వమును ఈ వాక్యరూపమున నిర్వచించారని భావించవచ్చు. బ్రహ్మసూత్రకారుడు రెండవ సూత్రములోనే ఈ శ్రుతిని స్ఫురింపజేయుచు, "జన్మాద్యస్య" అని బ్రహ్మస్వరూప నిర్వచనమును చేసాడు. తైత్తిరీయోపనిషత్తులోని ఈ ప్రాచీన నిర్వచనము కంటె శ్రేష్ఠతరమైన బ్రహ్మస్వరూప నిర్వచనం ఇప్పటివరకు వేరొకటి కనిపించదు. భగవంతుడు అనిర్వచనీయుడు. నిజమునకు మూల సత్యములగు పదార్థములను వేనిని గూడ నిర్వచించలేము. కార్యములను బట్టియే వానిని తెలిసికొనగలుగుతాము. అదే విధముగా ఈశ్వరుడిని కూడా పూర్తిగా నిర్వచింపలేము. ఆయన చేయు గొప్ప గొప్ప పనులను బట్టి ఆయనను గురించి గ్రహించగలుగుతాము. అందుచేతనే "ఎవరి నుండి సకల భూతములు కలుగుచున్నవో" అనే "కార్యమును" బట్టి ''కారణమగు బ్రహ్మమును'' తైత్తిరీయోపనిషత్తు సూచించుచున్నది.

**3. మూలము (శ్లోకము):**

**ఆనన్దాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే**
**ఆనన్దేన జాతాని జీవన్తి ఆనన్దం ప్రయన్త్యభిసంవిశన్తి.**
**(తైత్తి. 3-వల్లి, 6-అను.)**

**పదార్థము:-**

ఖలు = నిశ్చయముగా, ఆనన్దాత్ హి ఏవ = ఆనంద రూపుని నుండియే, ఇమాని = ఈ, భూతాని = భూతములు, జాయన్తే = పుట్టుచున్నవి, జాతాని = పుట్టినవి, ఆనన్దేన

= ఆనంద రూపునివలననే, జీవన్తి = జీవించుచున్నవి, (ప్రళయకాలమందు) ఆనందం = ఆనందస్వరూపుని గూర్చియే, ప్రయన్తి = మరలిపోవుచున్నవి. (ఆనందరూపునియందే) అభిసంవిశన్తి = చేరుచున్నవి.

**తాత్పర్యము:** ఆనందస్వరూపి అగు పరబ్రహ్మము నుండి ఈ సకల భూతములు ఉత్పన్నము అగుచున్నవి. ఉత్పన్నము అయి ఆనందస్వరూపి అగు పరబ్రహ్మము వలననే జీవించుచున్నవి; మరియు ప్రళయకాలమున ఆనందస్వరూపి అగు బ్రహ్మమునందే లయమగుచున్నది.

**వ్యాఖ్యానము:** సృష్టి, స్థితి, ప్రళయకర్త అయిన పరమేశ్వరునికి ప్రత్యేక నామమేది లేదు. మన పూర్వులైన బ్రహ్మవాదులు ఎవరైతే తమ మనస్సులయందు పరమేశ్వరుడిని అనంతుడు, సర్వవ్యాపి, మంగళకారి అని తెలుసుకుని పరమానందమును అనుభవించారో వారు భగవంతుడు ఆనందస్వరూపుడు అని తెలియజేసారు. మనముగూడ ఎప్పుడు అతని ప్రేమయందు నిమగ్నులమై ఆనంద రసమున కరిగిపోయెదమో అపుడు మనమును అతనిని ఆనందస్వరూపి అని చెప్పగలుగుదుము.

**వివరణ:** దేనినుండి ఈ విశ్వము పుట్టుచున్నదో, దేనిచే సంరక్షింపబడుచున్నదో అదియే బ్రహ్మమని పూర్వశ్రుతిలో చెప్పబడినది. బ్రహ్మమునకు ఈ వాక్యములో స్పష్టముగా "ఆనందము" అని నామకరణము చేయబడినది. ఈ శబ్దమునకు ఉపనిషత్తులలో ఒక విశిష్టార్థము గలదు. విశ్వనిర్మాణ సందర్భమున ఈ పదమును తైత్తిరీయోపనిషత్తు ప్రయోగించియున్నది. ఈ ఉపనిషత్తు ప్రకారము విశ్వమునందు, మానవజీవనమునందు, అయిదు విధములయిన పొరలు గలవు. 1 అన్నమయకోశము, 2 ప్రాణమయకోశము, 3 మనోమయకోశము, 4 విజ్ఞానమయకోశము, 5 ఆనందమయకోశము. విశ్వమునందలి జడపదార్థరూపమైన భాగమునకు "అన్నమయ కోశమని'' పేరు. అంతకంటె ఉన్నతమైనదై ప్రాణిసముదాయముతో కూడుకొని ఉన్న భాగము "ప్రాణమయకోశము". జడమునకంటె శ్రేష్ఠమైనది జీవము. దీనికంటె శ్రేష్ఠమైనదై వృక్షములకు, జంతువులకు గల భేదమును సూచించునట్టి మనస్సునకు సంబంధించిన కోశము "మనోమయకోశము". మనస్సుకంటె శ్రేష్ఠమయినది "విజ్ఞానము". దీనినే మానసిక శాస్త్రజ్ఞులు బుద్ధియని గాని, హేతుజ్ఞానమని గాని పిలుతురు. విజ్ఞానమయకోశముకంటె శ్రేష్ఠమయినది ''ఆనందమయకోశము''. ఇదియే సర్వశ్రేష్ఠమయినది. ఇపుడు ప్రశ్న "ఆనందమనగా నేమి అని?" జడమునుండి ప్రాణమునకు, ప్రాణమునుండి మనస్సునకు, మనస్సునుండి విజ్ఞానమునకు మనము మన ఆలోచనలో పైకెక్కుతు వచ్చాము. ఇక విజ్ఞానముకంటె ఉత్కృష్టతరమైనది యేది? అది ఆనందమే. కొందరు వ్యాఖ్యాతలు ఈ "ఆనంద" శబ్దమునకు "ప్రేమ" అని అర్థము చేసారు. పరమేశ్వరుని పట్ల ప్రేమను కలిగి ఉండుట అనునది ఒక ఉత్కృష్టమైన భావన. కాని, ఆనందము, ప్రేమ ఒక్కటి కావు. అవి పరస్పర సంబంధము కలవి.

– సశేషం ✧

# మూర్తిపూజ

**- Ref. సత్యార్థ ప్రకాశము, ఏకాదశ సముల్లాసము**

**– స్వామి దయానంద సరస్వతి**

శ్రీ స్వామి దయానంద సరస్వతి వేదవేదాంగ పండితులు. ఆయన బాల్యము నందే తన జన్మను ఏ విధంగా సార్థకము చేసుకొన వలెను అనే విషయము గురించి పరిపరి విధములుగా ఆలోచిస్తూ ఉండేవారు. ఈ క్రమంలో ఆయన అనేక గ్రంథములను అధ్యయనం చేసి తుదకు వేదములే సత్యములని, మార్గదర్శకములని తెలుసుకొన్నారు. వేదములను అభ్యసించవలెననే అభిలాషతో ఎన్నో కష్టనష్టములకు ఓర్చి, ఎన్నో ప్రదేశములు సంచరించి వేదములు మరియు వేదాంగముల యందు చక్కటి పాండిత్యమును సొంతం చేసుకున్నారు. వేదాంగములకు చక్కటి వివరణను 16 భాగాలలో సమగ్రంగా రచించారు. ప్రజలలోని మూఢనమ్మకములను, వేదముల పట్ల, భగవంతుని పట్ల ఉన్న అపోహలను తొలగించుచు, వైదిక ధర్మమును, వేదములను బోధించుచు తన జీవన పర్యంతము అనేక ప్రాంతములలో సంచరించారు. ఈ క్రమములో ఆయన 60 కి పైగా పుస్తకాలను రచించారు. ఋగ్, యజుర్వేదములకు భాష్యభూమికలు రచించారు. ఆయన రచనలలో ప్రముఖమైన సత్యార్థప్రకాశములోని ఈ క్రింది వ్యాసంలో పురాణములయందు మరణమునకు, మరణానంతర క్రతువులకు, దానములకు సంబంధించి తెలుపబడిన విషయముల యొక్క వాస్తవికతను తెలియజేసారు. వేదము ప్రకారము సత్యపాలకుడు పక్షపాత రహితుడు అగు పరమాత్ముడే అందరికి న్యాయము చేయువాడు అని వివరించారు.

**గత సంచిక తరువాయి భాగం....**

ప్రశ్న:- గరుడపురాణము కూడ అబద్ధమా యేమి?

ఉత్తరము:- అవును అసత్యమే.

ప్రశ్న:- అట్లైన మరణించిన జీవుని గతి యేమగును?

ఉత్తరము:- వాని కర్మలు ఎలా ఉండునో అలానే అగును.

ప్రశ్న:- యముడు అనువాడు రాజు. అతని మంత్రి చిత్రగుప్తుడు. అతని కింకరులు మహా భయంకరులు. కాటుకవంటి నల్లకొండతో సమానమైన శరీరములు కలవారు. జీవులను పట్టుకొని తీసుకెళ్ళెదరు. జీవుల పాప పుణ్యాలను అనుసరించి వారిని నరకములోనో, స్వర్గములోనో వేయుదురు. అందుకే దానము, పుణ్యము, శ్రాద్ధము, తర్పణము, వైతరణీనదిని దాటుటకు గో దానములు చేయుచున్నారు. ఈ మాటలన్నియు అబద్ధములు ఎట్లగును?

ఉత్తరము:- ఈ మాటలన్నియు పోపుల గప్పాలు. ఇతర స్థలముల నుండి జీవులు అక్కడికి పోవుచున్నారని యమరాజు, చిత్రగుప్తుడు మొదలగు వారు విమర్శించి తీర్పు చేయుచున్నారని అన్నచో ఆ యమలోకములో గల జీవులు పాపాలు చేసినచో శిక్షించుటకు ఇతర న్యాయాధీశులను మరియొక యమలోకమును నమ్మవలసివచ్చునుగదా! ఇక యమకింకరుల శరీరములు కొండలతో సమానముగా ఉన్నవన్న కనపడవు ఎందుకు? మరి వారి వ్రేలయినా పట్టని ఈ గృహములలోనికి రాలేక వీధులలో, సందులలో వారెందుకు ఆగిపోరు? ఒకవేళ వారు సూక్ష్మదేహములను ధరించి వచ్చెదరు అన్నచో పర్వతసమానములైన వారి గొప్ప గొప్ప శరీరములను పోపులు తమ ఇళ్ళలోగాక మరేచోట ఉంచగలరు? అడవికి నిప్పంటుకొని దహించునప్పుడు వేల, లక్షల కొలది జీవులు మరణించును కదా వానిని తీసుకొని పోవుటకు లెక్కలేని యమకింకరులు వెళ్ళినచో ఆ చోటంతా కూడా చీకటితో క్రమ్ముకొని పోవలసినదే!. ఇక జీవులను పట్టుకొనిపోవుటకు పరుగులిడునప్పుడు వారి శరీరములు ఒకదానితో ఒకటి కొట్టుకొని పర్వత శిఖరముల వంటి అవయవములు విరిగి గరుడపురాణమును చదువువారి, వినువారియు ఇళ్ళపై పడినచో వారందరును నలిగి చావవలసినదే కదా! ఇక ఇళ్ళ ద్వారముల యందు, వీధుల యందు కూడా ఎడమే లేకపోవును. అట్లయిన వారు ఎట్లు వెళ్ళగలుగుదురు. మరి ఎట్లు నడవగలరు? అట్లే చేయబడు శ్రాద్ధము, తర్పణము, పిండప్రదానము ఆ చచ్చిన జీవులకు అందవు కాని, వారి ప్రతినిధులుగా ఉన్న పోపుల ఇళ్ళల్లో, పొట్టలలో, చేతులలో పోయిపడును. వైతరణీ నదిని దాటించుటకు ఇచ్చు గోవుకూడా పోపుగారి ఇంటికో లేదా కటికవాని ఇంటికో చేరును. ఇక ఆ గోవే వైతరణికి పోదుకదా! కావున దేనితోక పట్టుకొని దాటగలరు? చేతులు ఇక్కడనే కాల్చియో లేదా పూడ్చియో పెట్టితిరికదా? మరల ఆ జీవులు వేనితో దానిని పట్టుకొనగలరు? ఈ విషయమున ఇక్కడ ఒక దృష్టాంతము మిక్కిలి ఉపయుక్తమగును. అదెట్లనిన:-

ఒక చోట ఒక కాపువాడు ఉండెను. వాని ఇంటిలో ఇరవై సేర్ల పాలిచ్చు మంచి ఆవు ఒకటి ఉండెను. దాని పాలు మిక్కిలి మధురమయినవి. అప్పుడప్పుడు ఆ ఇంటి పురోహితునికి కూడా ఆ పాల రుచి తెలియుచుండెను. ఆ కాపువాని ముసలితండ్రి చనిపోయినప్పుడు ఆ ఆవునే సంకల్పము చేయించి తాను తీసుకొనవలెనని ఆ పురోహితుడు ఆశ పెట్టుకొని ఉండెను. కొన్ని రోజులలోనే దైవయోగమున వాని తండ్రికి మరణకాలము ఆసన్నమయ్యెను. అతని నోరు మూతపడెను. అతనిని మంచము మీద నుండి తీసి భూమిపై పరుండబెట్టిరి. అనగా జీవాంతదశ కలిగెను. ఆ సమయములో అతని ఇష్టమిత్రులు, బంధువులు విచ్చేసియుండెను. పోపుగారు బిగ్గరగా "యజమానీ! ఇపుడు మీ తండ్రిగారి చేత గో దానము చేయించండి" అనెను. కాపు పదిరూపాయలు తండ్రిచేతిలో పెట్టి, సంకల్పము చదివించమని పురోహితుని కోరెను. "వహ్వా! యజమానుడా! ఇదేమిటి! ఇప్పుడు సాక్షాత్తు గోదానము చేయవలెను. నీ తండ్రి మరల మరల చావడు కదా! ఈ సమయమున బాగుగా పాలిచ్చు వయస్సులో ఉన్న గోవును దానము చేయవలెను" అని చెప్పెను. అందుకు ఆ కాపు "అయ్యా! మా వద్ద ఉన్నది ఒకటే ఆవు, అదికూడ లేకపోయిన మా పిల్లలను, కుటుంబమును పోషించుట కష్టము. కావున దానిని ఇవ్వలేను. ఇదిగో! ఈ ఇరువది రూపాయలు తీసికొని సంకల్పము చదవండి. ఈ రూపాయలతో పాలిచ్చు ఆవును కొనవచ్చును" అనెను. దానికి పోపుగారు, "శబాష్! శబాష్! నీవు నీ జనకుని కంటే నీ గోవునే ఎక్కువ అనుకొనుచున్నావు కదా! నీ తండ్రిని వైతరణీ నదిలో పడవేసి దు:ఖముల పాలు చేయవలెననియా నీ తలంపు? నీవు సుపుత్రుడవే" అని బదులు చెప్పెను. అంత కాపువాని బంధువులు అందరు ఏకమయి పోపుగారి మాటను బలపరచెను. ఏలయనగా అతడు అంతకు ముందే వారందరితో చెప్పియుండెను. అప్పుడు సైగచేసి తన పక్షమునకు అనుకూలముగా చేసుకొనెను. కావున వారందరు పట్టుపట్టి ఆ ఆవునే అతనికి ఇప్పించెను. కాపు అందరి ఇష్టప్రకారము ఆవును ఇచ్చివేసి, ఏమీ మాట్లడక ఊరకుండెను. అంతలో వాని తండ్రి గతించెను. పురోహితుడు ఉబలాటముతో పాలుపిండి ఆ పాలపాత్రను, దూడను, ఆవును తన ఇంటికి తీసుకొనిపోయి

దానిని తన ఇంట కట్టియుంచి, మరల యజమానుని వద్దకు వచ్చి, శవము వెంట శ్మశానమునకు వెళ్ళి దహన కర్మమును చేయించి, దక్షిణల పేరు పెట్టి కొంత డబ్బు కాజేసెను. పిమ్మట దశగాత్రములు, సపిండీకరణాదులు చేయించుటలో కూడ వానిని బాగా దోచుకొనెను. అతనేకాక మహా బ్రాహ్మణులు, భిక్షకులు అతనితో చేరి ఆ కాపును బాగుగా దోచుకొనెను, పోపుగారు కూడా తమ పొట్ట నింపుకొనెను. ఇట్లు కావలసిన క్రతువులు అన్నీ ముగిసేంత వరకు కాపు పొరుగు వారి ఇళ్ళకు పోయి పాలు తెచ్చుకొనుచు తన ఇంటి పని జరుపుకొనుచుండెను. కాపు పదునాల్గవ దినమున ఉదయముననే లేచి పోపుగారింటికి వెళ్ళెను. అప్పుడే పోపుగారు పాలుపిండి పాత్ర నిండగా లేచి ఇంటిలోనికి వెళ్ళుటకు సిద్ధపడుచుండెను. కాపు వచ్చుట చూచి "యజమానులుగారు! లోనికి దయచేయుడు కూర్చుండుడు" అని చెప్పెను.

కాపు:- పురోహితులుగారూ! మీరే ఇక్కడికి రండి.

పోపు:- మంచిది పాలు లోన పెట్టి వచ్చెదను.

కాపు:- వద్దు, వద్దు, పాలపాత్ర గూడ ఇక్కడికే తీసుకొనిరండి.

పోపు:- (విని అట్లే పోయి కూర్చుండి) ఆ పాలపాత్రను అతని ఎదుట పెట్టెను.

కాపు:- మీరు మహా వంచకులయ్యా!

పోపు:- నేను చేసిన వంచన ఏమి?

కాపు:- ఆవును మీరేల తీసికొంటిరో చెప్పండి.

పోపు:- మీ తండ్రిని వైతరణీ నది దాటించుట కొరకే కద!

కాపు:- అట్లయిన మీరు ఆవును వైతరణీ వద్దునకు ఏల చేర్చలేదు? మేము మీ మీద భారమువేసి యుండగా మీరు దానిని తెచ్చి మీ ఇంటిలో కట్టి వేసుకొంటిరే! మా తండ్రి వైతరణీ నదిలో పడి ఎన్ని మునుకలు వేసినాడో తెలియదు కద?

పోపు:- అరే భాయి! అట్లెందుకు జరుగును? నీవు చేసిన దాన ప్రభావము వలన ఒక ఆవు వచ్చి ఆయనను ఒడ్డుకు చేర్చియుండును.

కాపు:- వైతరణీ నది ఇచ్చటికి ఎంతదూరము? అది ఏ వైపున ఉన్నది.

పోపు:- రమారమి ముప్పదికోట్ల కోసుల దూరము. (ఏలయనగా నలువది తొమ్మిదికోట్ల యోజనములు భూమియే ఉన్నది ఇక దక్షిణ నైఋత్యదిక్కున ఆ వైతరణీ నది ఉన్నది.)

కాపు:- అంతదూరము మీరు పంపిన జాబో, తంతివార్తయో పోయి, అచ్చట పుణ్యఫలము వలన ఆవు వచ్చి ఫలానా వాని తండ్రిని ఒడ్డునకు చేర్చినది అని ప్రత్యుత్తరము వచ్చియుండిన చూపుడు.

పోపు:- మా వద్ద గరుడపురాణములోని లేఖ తప్ప తక్కిన టపాలు తంతివర్తమానము ఏమియు లేవు.

కాపు:- మేము ఈ గరుడపురాణమును సత్యమని ఎట్లు నమ్మవలెను?

పోపు:- అందరెట్లు నమ్ముచున్నారో అట్లే.

కాపు:- ఈ పుస్తకమును మీ పూర్వీకులే మీ జీవిక కొరకు రచించి యుందురు. ఏలయనగా తండ్రికి తన కుమారుని కంటే ఎక్కువ ప్రీతి పాత్రుడు మరొకడు ఉండడు. మా తండ్రి నాకు జాబునో, తంతివార్తనో పంపిన తత్క్షణమే నేనే స్వయముగా ఆవును అక్కడికి తీసుకొని వెళ్ళెదను. నా తండ్రిని వైతరణీ నది దాటించి, మరల ఆ ఆవును తెచ్చి మా ఇంటిలో పెట్టుకొని, నేను, నా పిల్లలును దానిపాలు త్రాగుచుందుము. ఇందు! అని పాలతో నిండియున్న పాత్రను, ఆవును, దూడను తీసికొని తన ఇంటికి త్రోవబట్టెను.

పోపు:- దానము చేసిన దానిని మరల తీసుకున్న నీవు నీ కుటుంబము నశించి పోవును.

కాపు:- నోరుమూయుము. లేకున్న పదమూడు దినముల వరకు నీవు తీసుకొన్న పాలదేకాదు, ఈ మధ్య మేము పడిన పాట్లకు బదులు కూడా తీసెదను సుమా! అనగానే పోపుగారు నోరెత్తక ఊరకుండిరి. ఆ కాపు ఆవు దూడలను తోలుకొనివెళ్ళి తన గృహమును చేరెను.

ఆ కాపువంటి పురుషులే ఉండిన ఈ ప్రపంచమున పోపుల ఆటలేవియు సాగకుండెడివి. దశగాత్రుల పిండము వలన దశాంగములు పుట్టి, సపిండీకరణము వలన శరీరముతో జీవుడు కలసి అంగుష్ఠమాత్ర శరీరములో యమలోకమునకు పోవుచున్నాడని వీరు చెప్పుచున్నారు. అట్లయిన మరణకాలమున యమదూతలు వచ్చెదరు అనుట వ్యర్థమగును. వారు పదమూడవ రోజు తరువాత రావలసియుండును. ఇక జీవునకు శరీరమే కలుగునన్న అతడు భార్యాపుత్ర, మిత్రుల మీద మోహము వలన మరల తిరిగివచ్చుటలేదు ఎందుకు?

ప్రశ్న:- వారికి స్వర్గములో ఏమియు దొరకదు, కాని దానము చేసినదే అచ్చట లభించును. కావున సమస్త దానములను చేయవలసినదే.

ఉత్తరము:- అట్టి మీ స్వర్గమున కంటె ఈ లోకమే మేలు. ఇచ్చట ధర్మశాలలు కలవు. జనులు దానము లిచ్చుచున్నారు. ఇష్ట మిత్ర బంధువర్గముల యందు విందుభోజనములు జరుగుచుండును. మంచి వస్త్రములు చిక్కుచుండును మీరు చెప్పు ప్రమాణములను బట్టి స్వర్గములో ఏమియు దొరకదన్న ఆ దయా శూన్యమయిన-కృపణ భూయిష్టమయిన-పనికిరాని స్వర్గమునకు పోపులగు మీరే పోయి పాడుగండు! అచ్చటకు

వెళ్ళుటకు సుజనులకు ఏమిపని?

ప్రశ్న:- సరి! ఇక మీరు చెప్పునట్లే యముడును, యమలోకమును లేకపోయిన చచ్చిన తరువాత జీవులెక్కడికి పోవుచున్నారు? మరి వారి న్యాయ వ్యవస్థ ఎవరు చేయుచున్నారు?

ఉత్తరము:- మీ గరుడ పురాణమున జెప్పబడినది ప్రమాణము కాదు. వేదమున ఏమి చెప్పియున్నదో చూడుడు యేయమేన వాయనా సత్యరాజ" 9॥ యజు: - 20 - 4 ॥

ఈ మొదలగు వేద వచనములను బట్టి జీవుడు శరీరమును వదలి వాయువుతో గూడిన అంతరిక్షమున ఉండును. సత్యకర్త, పక్షపాత రహితుడు అగు పరమాత్ముడే ధర్మరాజు, ఆయనే అందరికి న్యాయకర్త.

ప్రశ్న:- మీరన్న మాటల వలన గోదానాది దానములను ఎవరికిని చేయకూడదనియే స్థిరపడుచున్నది.

ఉత్తరము:- మీరు ఇట్లు చెప్పుట సర్వథా వ్యర్థమే ఏలయనగా సుపాత్రులకును, పరోపకారము ఒనర్చు వారలకును, పరోపకారార్థము బంగారము, వెండి వజ్రములు, ముత్యములు, మాణిక్యములు, అన్నము, జలము, ఇండ్లు వస్త్రములు మొదలుగా గల దానములు తప్పని సరిగా చేయవలసినదే. కాని కుపాత్రులకు (అపాత్రులు) దానము ఎన్నటికిని చేయగూడదు.

- సశేషం ✦

# Umesh Chandra Dutta

**- Prashant**

Umesh Chandra Dutta was one of the pioneer Brahmos who firmly established the Brahmo Samaj at Harinavi in the face of severe opposition from local people. He was one of the founders of Sadharan Brahmo Samaj and contributed substantially to the cause of education, particularly women's education.

Umesh Chandra Dutta was born in 1840, to Haramohan Dutta, of Majilpur village, on the fringe of the Sundarbans, located in present-day Jaynagar Majilpur town and municipality in South 24 Parganas district in the state of West Bengal. He experienced a great misfortune when his father died early in life leaving the family virtually penniless.

When he was young, Shib Krishna Dutta of his village carried the flame of the Brahmo Samaj into the village. He used to read the Tattwabodhini Patrika regularly. Under his influence young folk including Umesh Chandra Dutta were inclined towards the Brahmo Samaj. As the young men attempted to follow Brahmo religious rites, they faced substantial opposition and torture but withstood the opposition bravely and stuck to their beliefs.

When Dutta came to Kolkata in 1859, he was yet another of those poverty-stricken young intellectuals surviving as best they could in the lonely city. He came in contact with Debendranath Tagore and Keshub Chandra Sen and joined the Brahmo Samaj.

He had an aptitude to teach children. He joined as a teacher of a school in his native village in 1867. He also got together some people of the locality and the surrounding areas and started a Brahmo Samaj in nearby Harinavi. They built a small room with thatched roof on a piece of land in the compound of a Brahmo devotee and made arrangements for regular *upasana* or worship. In 1870, after three years of teaching, he was offered a position as Headmaster of the Konnagar School for boys by fellow Brahmo, Shib Chandra Deb. There he laboured for the next four years, establishing a reputation for integrity and selflessness.

While matters thus progressed, Sivanath Sastri(another Brahmo and one of key member of Sadharan Brahma samaj), who also belonged to Majilpur village,

formally joined the Brahmo Samaj and removed his sacred thread. Forsaking ones sacred thread was something unheard of in those regions. It created an enormous public outburst. Parents of young Brahmins prevented their children from taking part in *upasanas* at the Samaj. There was an environment of fear amongst those sympathetic to the cause of the Samaj. The people of the locality gathered and concluded that Sivanath Sastri had forsaken his sacred thread on the advice of Umesh Chandra Dutta, and therefore decided that no Brahmo could continue to be a teacher in the school. They put up a petition to that effect to the secretary of the school, Dwarakanath Vidyabhusan, and maternal uncle of Sivanath Sastri. He was in many ways sympathetic to the Brahmo cause but had not joined the Brahmo Samaj. Without saying a word, Dutta submitted his letter of resignation to the secretary, who could not hold back his tears when he released the much-loved young man from the school.

Though he quit his job, Umesh did not forsake the Brahmo Samaj. Every week he went to the Samaj and organised the *upasana* there. On witnessing this, some people approached the *Zamindar* of the village to take measures in order to prevent him from organising *upasanas*. As he was engaged in *upasana* with others, a group of approximately two hundred people surrounded the Samaj. They entered the premises, blew out the light, physically lifted the devotees one by one and threw them out in the fields. Many were hurt, and fled in different directions. However, the rioters did not dare to touch Dutta. He went to the police station, but found only one constable there as the Zamindar had pre-arranged the absence of all others. He got hold of the police diary from the constable and entered his complaint in it. Next morning, he went to the residence of the magistrate at Alipore and apprised him of the incidents. The magistrate agreed to take action against those who were involved.

He then went to meet Keshub Chandra Sen at his residence who advised him not to give up and leave. He offered him help and support by sending some people back with him to be able to organise *upasanas* and *kirtans* on a grand scale.

**To be Continued…..**

---

వీరేశలింగం అనగానే వితంతు పునర్వివాహాలు ప్రధానంగా గుర్తొస్తాయి. కాని సమాజంలో పేరుకుపోయిన ప్రతి చెడును ఆయన చీల్చిచెండాడాడు. ఆచారాలు, శాస్త్రాల పేరిట సాగిన బూటకాలను పటాపంచలు చేశారు. పెద్దమనుషుల అల్పబుద్ధులను బదాబదలు చేశారు. ఆనాటికి అది గొప్ప సాహసమే. ఈ నాటికి కూడా వాస్తు పేరిట, శకునాల పేరిట సాగే తతంగాలను చూస్తూనే ఉన్న మనం వీరేశలింగం అన్నేళ్ళ కిందటే వాటిని వినోదాత్మకంగా, విశ్లేషణాత్మకంగా చెప్పిన తీరుకు విస్తుపోకుండా ఉండలేం. ఆయన రచించిన హాస్య సంజీవని అనే పుస్తకములో నుంచి "వసూళ్లు" అనే రచనను యధాతథముగా ఈ సంచిక యందు ప్రచురించుచున్నాము.

# వసూళ్లు

**- శ్రీ కందుకూరి వీరేశలింగం**

**(భీమేశ్వరరావు, వరదారావుగారు, మొదలయినవారు కూర్చుండి యుండగా హనుమంతరావు పంతులుగారు ప్రవేశించుచున్నారు.)**

వర -- ఏమండి హనుమంతరావు పంతులుగారు నాలుగు గంటలకే మీటింగని ఇప్పుడు దయచేసినారు? ఇక్కడ మిమ్మలిని ఎవరూ వసూళ్లు వెయ్యమని పట్టుకోరులెండి. కొంచెం వేకువనే దయచెయ్యవచ్చునే.

హను -- నేను మొన్న మీ ఇంటికి రాకపోవడం భోగం వాళ్లకు వసూలు వెయ్యబడుతుందని అనుకున్నారా ఏమిటి? ఇష్టం ఉంటే నేను రాకపోయినా కానీ రెండు రూపాయలు పంపించలేనూ?

వర -- ఏదీ పంపించరాదూ? ఊరికే కబుర్లు చెప్పడమేకాని మీరు డబ్బు వదలరు. డబ్బుకూ ప్రాణానికీ లంకె మీరు నిజంగా మా ఇంట్లో వసూలు వెయ్యబడుతుందనే రావడం మానివేసినారు.

హను -- పోనీ అలాగే అనుకోండి. నేను వచ్చి వెయ్యకపోతే మాత్రం మీరు నన్ను ఏమైనా కొడతారా ఏమిటి? నేను రాకపోయినా మీరు బంట్రోతునిచ్చి భాగవతులను మా ఇంటికి పంపించినారే.

వర -- పంపించినా కానీ మీరివ్వలేదుగదా! మీరు రాకపోయినా మీరు ఒక్క రూపాయి ఇవ్వకపోరన్న ధైర్యం చేత మీ పేరు పెట్టి వసూలు చదివించినాను. అంతమందిలో మీ పేరున వసూలు చదివించిన తరువాత ఇవ్వకపోతే చిన్నతనం కాదూ?

హను -- నాకు ఏమీ చిన్నతనం లేదు. నేను వెళ్లకపోయిన తరువాత ఒట్టి అపాత్రవ్యయం ఎందుకు చెయ్యవలెను? నేను వసూళ్లు మంచివికావని మానివేసినాను కాని డబ్బు లక్ష్యం చేతకాదు.

వర -- మీరు చేసేవన్నీ సత్పాత్రవ్యయాలూ ఇది మాత్రం అపాత్రవ్యయమూనా ఏమిటి? స్నేహితులిని సంతోషపెట్టడానికైనా మీరు ఇవ్వవచ్చును. నెలకు రెండు వందల రూపాయలు ఆదాయం వచ్చే మీరే ఇవ్వకపోతే ఇతరులు ఇస్తారండీ? మిమ్మలిని చూచే తక్కిన వాళ్లు కూడా బంట్రోతును పంపిస్తే మొకం చాటుకేసి ఇంట్లో ఉండి కూడా లేదనిపించి ఊరికే తిప్పుచున్నారు.

హను -- పది రూపాయలూ పదిహేను రూపాయలూ జీతాలు పుచ్చుకుని కుటుంబ సంరక్షణ చేసుకోవడమే కష్టంగా ఉండే వాళ్లు, మీరు నెలకు నాలుగు మాట్లు మీ ఇంటి వద్ద భాగవతాలూ, మేజువాణీలు కట్టించుకుని తేపతేపకూ రూపాయీ, రెండు రూపాయిలూ తెమ్మంటే ఎన్ని మాట్లూ?, తిప్పక ఎలాగు ఇవ్వగలరండీ? ఈ విషయంలో మీమూలంగా తాబేదార్లకు బహు బాధగా ఉన్నది. మొన్న మీ గుమస్తా ఒకడు మీరాడించిన భాగవతపు వాళ్లకు రూపాయి ఇచ్చుకోలేక ఇవ్వకపోతే మీరేమైనా అపాయం చేసి పోతారని ఏడుస్తూ పెళ్లాం చామంతిపువ్వు తాకట్టుపెట్టి అమ్మవారికి ముడుపు చెల్లించినట్టు చెల్లించినాడు. చిన్న జీతగాళ్లు ఎంత క్షోభపడుతారో వందలకొద్ది జీతాలు పుచ్చుకునేవాళ్లకు మీకు ఏమి తెలుస్తుంది? మీకంత చూడవలెనని సరదా ఉంటే స్థితిగల వాళ్లు సొమ్ము మీరే ఇచ్చి ఆడించుకుని పదిమంది స్నేహితులనూ ఊరికే పిలిచి సంతోషపెట్టరాదూ?

వర -- స్నేహితులందరి కోసం కాకపోతే ఇది నా ఒక్కడి కోసమే ఆడించుకున్నాననుకొన్నారా ఏమిటి?

హను -- ఏ స్నేహితుల నిమిత్తమై మీరు తాబేదార్లకు చీట్లు వ్రాసి అందరినీ పిలిపించి వాళ్ల చేత వసూళ్లు చేయించడమూ, వాళ్లు రాకపోయినా వాళ్ల పేర్లు జాబితా వ్రాసి వసూలు చెయ్యడానికి మీ బంట్రోతును జతయిచ్చి పంపడమూ, మీకు భావ్యమైన పని కాదు. ఇన్ని పరీక్షలు ప్యాసై దొర దగ్గర గొప్పగా తిరుగుతూ ఉండే వారు మీరే ఇలాగు చేస్తుండగా తక్కిన పూర్వ కాలపు ఉద్యోగస్థులు చేశారంటే ఆశ్చర్యమేమి వున్నది! మీరు గవర్నమెంటు ఉద్యోగస్తులుకదా అన్ని రూల్సూ ఎరిగి ఉండిరి. ఇలాంటి అక్రమములు చేస్తూ ఉంటే మీకు ఎప్పుడైనా మాటరాదండీ?

వర -- మొన్నటి భాగవతం నేను ఆడించినాను అనుకుంటున్నారా ఏమిటి? రాణీగారి పుట్టినదినమని రాజభక్తి కనపరచడం కోసం పద్మనాభంగారు భాగవతం ఆడించతలచి వారి ఇంటికాడ స్థలం లేకపోవడం చేత మా ఇంటికాడ ఆడించినారు. చూచినారుకారు చీట్లలో ఎవరు దస్కతు చేసినారో!

హను -- చాలు చాలు ఈపాటి ఈ దొంగ వేషాలు చాలించండి. ఊళ్లో అందరూ మీరు ఆడించినారని అనుకుంటున్నారా? పద్మనాభంగారు ఆడించినారని అనుకుంటున్నారా?

వర -- వాళ్లు ఏమనుకుంటే ఏమి? చీట్లు వ్రాసి ఆడించింది పద్మనాభంగారు. ఆయనకు సహాయం కావాలంటే నలుగురు బంట్రోతులను నేను ఇచ్చినాను.

హను -- మీ వేషాలన్నీ నాకు తెలుసు. మొన్న వచ్చి ఇచ్చినవాళ్లందరూ మిమ్మలిని చూచి ఇచ్చినారు కాని పద్మనాభంగారి మొఖం చూచి ఒక్కరూ ఇవ్వలేదు. మంత్రసానిదగ్గర మర్మందాస్తారా ఏమిటి? తల్లిపుట్టిల్లు మేనమామ వద్ద దాచినట్లు మీరు భాగవతులను పిలిపించి మా ఇంటికాడ రేపు ఆడిస్తామని చెప్పడమూ పద్మనాభంగారిచేత చీట్లు వ్రాయించడమూ మన స్నేహితులను నలుగురినీ తప్పకుండా రమ్మని పిలవడమూ అన్నీ ఎరిగిన నా దగ్గర కూడా మీరు ఇలాగు మర్మం పెడుతున్నారు. పూర్వపు వాళ్లంతా మంచివాళ్లు కారని ఆక్షేపిస్తూ మేమేమో ఇంగ్లీషు చదువుకున్న వారమూ, న్యాయముగా ప్రవర్తించేవారమూ అని చెప్పుకునే మనమే ఇతరులంతా నవ్వేటట్టుగా మనం చెయ్యరాని పనిని ఒకరి పేరు పెట్టి చెయ్యడమూ మన తాబేదార్లచేత వాళ్లకు చందాలు వేయించడమూ ఏమి న్యాయము? ఇదేనా మన నాగరికతా లక్షణము?

వర -- మీరు మహా ఆక్షేపిస్తున్నారు. అది ఒకరికి ఉపకారం చెయ్యడంగాని లంచాలు పుచ్చుకోవడం కాదులెండి. ఇందులో తప్పిదం ఏమి ఉన్నది?

హను --తప్పిదం ఏమీ లేకపోయినట్టయితే చీట్లు మీ పేరు పెట్టి ఎందుకు వ్రాయించినారుకారు? నా మతానికి ఇంతకంటే లంచమే బాగా కనపడుతూ ఉన్నది. అక్రమమైనా తనకు ఏదైనా ఉపకారం కలిగితే లంచం ఇచ్చే వాడు సంతోషిస్తూ ఇస్తాడు. ఆ లంచాలు పార్టీల దగ్గరనే కాని గుమాస్తాల దగ్గర పుచ్చుకోవడం ఉండదు. ఈ లంచం "మన పై అధికారి గనుక ఎప్పుడు ఏవంకపెట్టి ఎందులో నొక్కుతాడో" అనే భయం చేత వచ్చే పది రాళ్లు తిన్నగా మాస గ్రాసానికైనా చాలక తంటాలు పడే గుమస్తాలు ఏడుస్తూ విధిలేక ఇస్తారు. ఇంతకంటే ఈ లంచానికీ ఆ లంచానికీ నాకు అంతగా భేదం కనపడడం లేదు. మీరు తాబేదార్ల జోలికి పోక స్నేహితులకు పన్ను కడుతూ వున్నారు. దానితో తృప్తిపొంది ఊరుకోరాదా?

వర -- ఇది పన్ను వంటిదా? దీనిలో స్నేహితులను ఎవ్వరైనా ఇస్తేనేకాని వల్లపడదని నిర్బంధ పెడుతూ ఉన్నానా? ఒక్కరిచ్చుకోవడం కష్టంగా ఉంటుంది. గనుక స్నేహితులు నలుగురూ చేరి చందాలు వేసుకుని ఎవరికీ ఆయాసం లేకుండా వేడుక చూడడం వంటిది కాదా?

హను -- ఇందులోనూ కావలసినంత నిర్బంధం ఉంది. సర్కారు పన్ను అయినా రూపాయకు తక్కువ వుంటుంది. కాని, ఎంత బీదవాడైనా మీ పన్ను రూపాయకు తక్కువ ఉండదు. నిర్బంధం లేకపోతే చీటీలోనే రూపాయకు తక్కువ కాకుండా ఇచ్చేవారే రావలసినది కాని తక్కినవారు రానక్కరలేదని స్పష్టంగా వ్రాస్తే ఎంత బాగా ఉండును! మహోదయ ఉన్నట్టుగా వినోదించడానికి స్నేహితులను పిలిచినట్టుగా పిలిచి తీరా రావడంతోటే తప్పించుకుపోవడానికి వల్ల కాకుండా పద్దు వెయ్యడానికి కాగితం చేతికిచ్చి భాగవతపు వాళ్ల చేత మీ పేర్లు చెప్పి నూట పదహార్లు వట్టిదే పోలం కేకలు వేయించీ ఇవ్వకుండాపోతే నలుగురిలోనూ చిన్నతనంగా ఉండేటట్టు చెయ్యడమంటే నిర్బంధమే నయము. మీ ఇంట్లో వేడుక చేయిస్తే ఇష్టం ఉన్నా లేకపోయినా మీ తాబేదార్లు పదిమందీ వచ్చి చచ్చినట్టు రూపాయి రూపాయీ సమర్పించిపోవలెను. పక్క వాళ్ల ఇంట్లో ఎవరి ఇంట్లోనైనా ఈ వేడుకే జరిగితే మీరు వారి ఇంటికి వెళ్లడమే పరువు తక్కువని ఊరుకుంటే చచ్చినట్టు సొమ్మంతా వాళ్లే ఇచ్చుకోవలెను. ఈ వేడుకంతా మీకు డబ్బు ఖర్చుకాకుండా పేరు మీకు దక్కడానికి వచ్చింది. నిజంగా వేడుకయితే ఇదివరకు ఈ ఊళ్లో జరుగుతూ ఉన్న ప్రకారం టిక్కెట్టు పద్ధతి పెడితే ఎంత బాగా ఉంటుంది. అప్పుడు ఇష్టం ఉన్నవారు డబ్బిచ్చి చూస్తారు. తక్కినవారు మానుతారు. మీరు మహా పెద్దలంతా బయలుదేరి ఈ మంచి పద్ధతి చెడగొడుతున్నారు.

వర -- పోనియ్యండి పంతులుగారు వచ్చినారు. లెక్చరు ఆరంభం అవుతుంది. ఈపాటి ఈ ప్రసంగం చాలించండి.

(అని చాలించుచున్నారు.) ✦

# బ్రహ్మర్షి పథము

**- రఘుపతి వెంకట రత్నం నాయుడు**

బ్రహ్మర్షి రఘుపతి వెంకట రత్నం నాయుడు గారు గొప్ప విద్యావేత్త, సంఘ సంస్కర్త. అంటరానితనం, మద్యపానం నిర్మూలన, వ్యభిచారం వంటి సాంఘిక దూరాచారాల నిర్మూలనకు నాయుడు గారు ఎంతో కృషి చేసారు. అనాధ బాల బాలికలకు ఆశ్రయం ఇచ్చి, వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసి వారు ఉన్నత స్థాయికి ఎదగటానికి అన్ని అవకాశాలు కల్పించిన ఔదార్యమూర్తి నాయుడుగారు. దేవదాసి వ్యవస్థను రద్దుచేయటానికి ఆయన చేసిన కృషి చాలా వరకు ఫలించింది. వితంతు పునర్వివాహాలను, మహిళా విద్యను ప్రోత్సహించారు. ఆయన ఉపాధ్యాయ వృత్తికే ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ బ్రహ్మ సమాజ అభివృద్ధిలో నాయుడు గారు ఎంతో ప్రభావవంతమైన పాత్రను పోషించారు. సమాజంలో యువత అభివృద్ధి చెందితేనే సమాజం బావుంటుందని, వారి నైతిక విలువల పునాదుల మీదనే భావి సమాజం ఏర్పడుతుందని ఎప్పుడు చెప్తుండేవారు. ఆయన 'బ్రహ్మర్షి' బిరుదాంకితులు. ఆయన సహజ వక్త కావడం వలన అప్పటికప్పుడు ఉపన్యసించేవారు. బ్రహ్మర్షి రఘుపతి వెంకట రత్నం నాయుడు గారి ఆంగ్ల ఉపన్యాసాలకు తెలుగు అనువాదమైన 'బ్రహ్మర్షి పథం' అను పుస్తకంలోని ఉపన్యాసాలను తెలుగు పాఠకుల కొరకు అందిస్తున్నాము. ఈ పుస్తకంలోని భగవానుడు ప్రజాస్వామ్యం అనే ఉపన్యాసం నుండి కొంత భాగాన్ని ఈ సంచికలో ప్రచురిస్తున్నాము.

## భగవానుడు - ప్రజాస్వామ్యము

ఈ రోజులలో ప్రజాస్వామ్యము అను పదము తరచుగా వినిపిస్తోంది. ఈ ప్రజలకు, విశేషించి యువకుల మనసులలో దీనికన్నా ఉత్సాహమునిచ్చు పదము వేరొకటి లేదు. ఐరోపాఖండములో మధ్యయుగము నందలి మానవులు 'ఎల్డొరడో' అను పదమును విన్నప్పుడు కలుగు ఆనందమువంటిది ఈ మహోత్సాహము. 'ఎల్డొరడో'

అను కల్పిత ప్రదేశమున చేయి చాపినచోట బంగారము లభ్యమవుతుందని ప్రతీతి. మానవునకు కలుగు సమస్త బాధలు తొలగించుటకు ప్రజాస్వామ్య శబ్దము అమృతప్రాయము. సరిగా అర్థము కాకున్నను ఎవ్వరు ప్రతిఘటింపనంతటి ప్రీతిపాత్రమైన శబ్దమిది. మనకందరికి ప్రజాస్వామ్యము కావాలి. సామాన్య మానవునికి కల భావము, నా ఒకానొక పూర్వ విద్యార్థి యొక్క భావముతో కలుస్తోంది: "నీవు స్వరాజ్యమెట్లు నిర్వహించెదవు?" అని నేనడిగినపుడు ఆ విద్యార్థి " ఆర్యా, ఏమున్నది! పరిపాలనని ఏర్పరిచిన బ్రిటీష్ వారిని చుట్టుముట్టి మేము పరిపాలనసాగించెదము" అన్నాడు. ఈ దినములలో ఈ శబ్దము ఎక్కువ ప్రీతిపాత్రమగుటచే దీని పట్ల ఆసక్తి చూపి దీని తత్వమును గూర్చి ఆలోచించుట ఆవశ్యకము.

ప్రజాస్వామ్యము అంటే ఏమిటి? ఒక్కొక్కరు ఒక్కొక్క విధముగా దానిని నిర్వచించెదరు. మర్రేమహాశయుడు సంపాదించిన నవీన ఆక్స్‌ఫర్డు నిఘంటువులో ఉన్న నిర్వచనమును సాధారణంగా తీసుకుంటారు: "పరిపాలనాధికారము ప్రజలదై ప్రత్యక్షముగా గాని, ప్రతినిధుల ద్వారా గాని ప్రజా పరిపాలన ఏ విధానములో కొనసాగునో అది ప్రజాస్వామ్యము". ఈ నిర్వచనము వినుటకు ఎంతో బావుండును. ఈ విశాల దృక్పథములో ప్రజాస్వామ్యమును అందరు గ్రహించుటలేదు, ప్రజాస్వామ్యము అనగా ధూరత్తస్వరాజ్యమని బైరన్ తన దినచర్య గ్రంథములో వ్రాసుకొన్నట్లు ప్రతీతి. ఈ శబ్దమునకు వివిధ కవులు వివిధ విశేషణములు తగిలించినారు. మిల్టన్ కవి భయంకర ప్రజాస్వామ్యమన్నాడు. వేరొక కవి క్రమములేని ప్రజాస్వామ్యమన్నాడు. ఇందు వివిధ శక్తుల కలయిక ఉండునను భావము విశేషముగా వినిపించును. ప్రజాస్వామ్యము జనుల విజయము చేకూర్చుటలో తోడ్పడినచో దానిని భయంకరమనిగాని క్రమము తప్పినదనిగాని అనుటకు వీలులేదు. ప్రజాస్వామ్యమునకు లక్ష్యము సత్యముగా సర్వజనోద్ధరణయే. "వివేకోత్తములైన వారి నాయకత్వమున కలుగు అభివృద్ధిని, శాంతిని ప్రజాస్వామ్య"మని ఆధునిక ఇటలీ జాతి నిర్మాత అయిన 'మాజిని' నిర్వచించాడు. దీనివలన భయంకరము, అక్రమము అను భావములు తక్షణమే తొలగిపోవును. నా స్మరణ సరియైనచో 'ఎమర్సన్' మహాశయుడు లక్షణ ప్రాయముగా ఒనంగిన వాక్కులను మీకు తెలియజేయుటకు ప్రయత్నించెదను. ఆయన నిర్వచనం ప్రకారము "మతమునందు విశ్వాసము కలిగి, ఆత్మ విశ్వాసము కలిగి, ధీరులై, మార్దవముతో కూడి, కర్తవ్యము నందు అభిమానము గలవారై మానవత్వము పట్ల అఖండప్రీతి కలిగి, అన్యోన్య ఆదరముతో, లోక ఉపయోగమునకై జీవితమున కోరిక కలవారి సమ్మేళనమే ప్రజాస్వామ్యము అగును." ఈ విషయమునకు ఇంచుమించుగా ఇది నిర్వచనము అనవచ్చును. తాత్కాలికముగా దీనిని ప్రాతిపదికగా అంగీకరించి ఇందు ఉంచబడిన విషయములను సూక్ష్మముగా జాగరూకతతో పరిశీలిద్దాము.

ప్రజాసత్తాకములో భగవంతునకు తావు కలదా? అను ప్రశ్న ఉదయించును. సోవియట్ రష్యా లేదనుచున్నది. మనదేశములో కూడ కొందరు మతము గమనార్హము కాదనియు అభివృద్ధికి అడ్డుపడునని తలచుచున్నారు. మతము అనుదానిపని అయిపోయినదని, మానవాభివృద్ధికి ఆటంకము కలుగచేయునది అనియు ప్రచారము చేయు కొన్నికొన్ని సంఘములు కలవు. మతము రాజకీయ విషయములను ఒత్తిడి చేయరాదను భావము చాలామందికి కలదు; రెండింటిని నిష్కర్షగా దూరముగా ఉంచవలెనందురు. "మానవునకు మతము అనివార్యముగా ఉండును" అని ఒకానొక రచయిత పలికాడు. మానవునిలో ఉన్న మతమును, నైసర్గిక స్వభావమును, సంపూర్ణముగా తొలగించుటకు వీలులేదు. కాలమును బట్టి, ప్రదేశమును బట్టి దానిస్థితిగతులు మారుచుండవచ్చును. తురుష్కులు డాన్యూబ్ నది వరకు వ్యాపించునప్పటికి ఇస్లామ్, క్రైస్తవమతములలో ఒకటి పవిత్రమనునది రెండవది హేయముగా తోచుచుండెను. మానవులలో ఎంతభేదములున్నను మానవుడిని విడువక మతము వెన్నంటనే ఉండును. ఫ్రాన్సిస్‌థామ్‌సన్ అన్నట్లు "కవి వేల్పుజాగిలము" అనునది నిరంతరము మానవ ప్రకృతిని వెంటాడుచున్నది. ఈ వేటనుండి మానవుడు తప్పించుకొనుటకు వీలులేదు. ప్రజాస్వామ్యములో మతము సంపూర్ణ సమన్యగా ఉండవలనేకాని అప్రధాన ద్వితీయాంశముగా ఉండరాదు. ప్రజాసత్తాకశక్తి వృద్ధి పొందుటకు భగవంతుడు ప్రదానాంశముగా ఉండవలెను. మీ అంతర్జాతీయ సమాఖ్యబంధనలో "భగవద్విశ్వాసము మానవసౌభ్రాతృత్వమునకు విశేష ప్రోత్సాహదాయకము" అని ఉన్నది. ప్రజాస్వామ్యశక్తిని కాపాడుచు వ్యాప్తము చేయవలెనన్నచో మనము భగవంతుని హృదయమునకు

సన్నిహితుని చేసికొనవలెను: నిత్య వ్యాపారములలోనికి తీసుకొనిరావలెను; అంతేకాని దూరీభూతుని చేయరాదు. మనకు అతి ముఖ్యమైన ఈ విషయమును విచారణ చేయుటకై కొంత సమయం తీసుకొనుట మేలు. అసలు మనము భగవంతుడన్నచో ఏమి గ్రహింతుము? భగవత్తత్త్వమును ఏ విధముగా భావన చేయుదుము? "భగవానుడు లోకారాధకుడు. బ్రహ్మాండములో ప్రధాన ప్రజాస్వామ్యపరుడు" అని క్రేన్ మహాశయుడు చేసిన వర్ణన మహామనోహరము. నా ఎదుట ఉన్న గ్రంథమున వ్యాప్తమైన ప్రధానభావము ఇది. ఈ గ్రంథకర్త మనస్సుకు హత్తుకొనునట్లు చెప్పినాడు:ఎల్లరు నిద్రలో మునిగి ఉండగా "ఇతడు" జాగరూకుడై చైతన్యప్రసారము కావించుచుండును. ఉపనిషత్తు "ఇతనిని" గూర్చి, "అణోరణీయాన్ మహతో మహీయాన్'' అని మధురముగా స్తుతించినది. సేవాభావముతో ఉండు భగవానుడు ఎన్నడూ నిద్రింపడు.

ఇచ్చట వెనుక జరిగిన భారత జాతీయమహాసభ సమావేశమునకు వచ్చిన ప్రతినిధులలో మన బ్రహ్మసమాజ సోదరులు కొందరు అప్పుడే నడచుచున్న యావద్భారత ఆస్తిక మహాసభకు వచ్చితిరి. అందు ఆచార్య వెలింకర్ ఆయన ధర్మపత్నియు కలరు. ఆ సెలవు రోజులలో మరికొంత కాలము మాతో కలసియుండుడని ఆ దంపతులను ఒకరు గట్టిగా కోరినప్పుడు వెలింకర్ సతీమణి "తల్లికి సెలవనునది లేదు'' అని సరళముగా పలికెను. అదే విధముగా సృష్టికర్తయగు భగవంతునికి సెలవనునది లేదు. సెలవనగా బడలిక, బడలికయనగా చేయుపనియెడల అసంతృప్తి. సేవాతత్పరుడు అగు పరమేశ్వరునకు నిజకార్యకలాపము ప్రియమైనది. ఇతడు ప్రతిప్రభాతమునకు కావలసిన ఆహారము ఉత్పత్తి చేయుచుండును. ఒకానొక ఉర్దూభక్తకవి, "ఇచ్చట నీవు సమగ్రుడవై ఉన్నావు; సర్వబ్రహ్మాండమునకు కావలసిన ఆహారము నీ హస్తముల యందు ఉన్నది" అని కీర్తించినాడు. ప్రజాస్వామ్యములో భగవానుడు ఈ విధముగా సేవాతత్పరుడు, అంతయు తన యొక్క మహిమచే నిండియున్నాడు. ఆయనకు ఎవరి గుర్తింపు, పొగడ్తలతో అవసరం లేదు. అతడు దృశ్యమాన ప్రపంచమునకు వెనుక ఉండడు. అనుదినము మనము అతిపరిచయముచే చూచియు ఆయనను గ్రహింపలేకున్నాము. భగవానుడు మనకు ఆప్తుడనియు, సంరక్షకుడనియు తెలిసికొనము. అంతర్యామి అగు అతడే ప్రేరకుడని, జీవితసరళి అంతా అతడే నడుపునని జ్ఞప్తి ఉంచు కొనుటలేదు. సేవలనందించు భగవానుడిగా ఆయన ప్రజాస్వామ్యమున ప్రథముడు. ప్రజాసత్తాకమునందు విశ్వాసముగల ప్రతిజీవియు ప్రీతిపూర్వక సేవ ద్వారా నిజస్థితిని అనుభవ పూర్వకముగా తెలుసుకొనక తప్పదు. సేవలోనే ఆనందపడు వాడు నిజమైన ప్రజాసత్తాకపరుడు, సేవాపరుడు అగు దైవము సంరక్షకుడగునట్లే సేవ మరియు సంరక్షణ అనునవి పర్యాయపదములగును. సేవ, ఆరాధన ఒకదానితో ఒకటి కలిసి ఉండుట ఇట్లు కనుగొనుచున్నాము. ఉత్తమ కార్యాచరణము అవసరమైన చోట అర్చనను కూడ అభ్యసింపవలెను. అనుదినము తాత్కాలిక బాహ్యావసరములకు లోను కాకుండా ఉండే కార్యకలాపములు ఉత్తమ క్షేత్రములో పడిన బీజము వలె తరతరములుగా వృద్ధినొందవలెను. ఉత్తమార్చనము వలననే అట్టి కార్యములకు ఉద్బోధము కలుగును. అర్చన అన్నప్పుడు కేవలము కొంత తంతుతో ప్రారంభమై స్తుతులతో ముగిసేది కాదు. చేతితో బ్రహ్మాండమును నడుపు చుక్కాని పట్టుకొను శక్తితో అనుసంధానము అగుట అర్చన అగును. ఈ విశ్వమునకు చుక్కాని మన చేతులలో లేదు. ఆ మహా నావికుని చేతిలో ఉన్నది. మహార్ణవములో మార్గము ఆయనకు తెలియును; ఆయన అందరిని సురక్షితముగా తీరమునకు చేర్చును. ఉత్తమ సుస్థిర కార్యమునకు ప్రారంభ కేంద్రము మానవ దైవ శక్తుల ఆనందభరిత కలయిక. ఒకానొక రచయిత అభిప్రాయం ఇది: మహా పురుషుల జీవితములను పరిశీలించినచో వారి ప్రతి ప్రయత్నము అర్చనతో ఆరంభమగుటయే గాక అంతరంగము దైవముతో గాఢముగా సమ్మిశ్రితమైనపుడు కొనసాగినట్లు గ్రహింపవచ్చును. ప్రజాస్వామ్యమున కార్యాచరణమునకు, అర్చనకు అన్యోన్యత కలదు. ఇవి రెండునూ అంతరంగసూక్తములో రెండు భాగములు. కార్యాచరణము దాని భాష, అర్చన దాని గానము, ప్రవృద్ధమాన శక్తివంతమగు ప్రజాస్వామ్యమునకు ప్రధాన కర్తవ్యము, దూరముగా వెనుకబడు అంతరంగములను భగవంతుని వైపుకు మరల్చుటయే. ప్రజాస్వామ్యమునకు ఏది లక్ష్యము? చిరకాలము నుండి మానవుని అజ్ఞానముచేత, అహంకారముచేత నిర్మితములై నేటికీ కొనసాగుచున్న అడ్డంకులనన్నిటిని సంపూర్ణముగా నిర్మూలించుట దాని ఆదర్శము కాదా? అవును, వానినన్నిటినీ అణిచివేసి మానవులను ఏకీకరించి ఒక్క కుటుంబముగా సంతరింపవలెను. కుటుంబములో పెద్దలు, పిన్నలుండుట సహజము; పెద్దలు ఉపదేశము చేయుదురు, పిన్నలు

అనుసరింతురు. కుటుంబమునకు సుస్థిరమైన పునాది అన్యోన్యానుమోదము, పరస్పరానురాగము అను రెండింటి కలయిక. నేను చేయు కార్యములో తన్మయత్వము ఎంత చెందుతానో అంత వరకే ప్రజాస్వామ్యమున నాకు హక్కు ఉండును అను విషయము గమనింపవలెను. ఎమర్సన్ వాక్కులు గమనార్హములు: భోగపరాయణుడుగా మానవుడు జీవితము ప్రారంభించినచో ఘోరపాతకుడుగా తుదముట్టును. ఇట్లే సోమరితనముతో ప్రారంభమైనచో బుద్ధిహీనతతో అంతమగును, ఇటువంటి వారికి ప్రజాసత్తాకములో తావు లేదు. భోగపరాయణుడు బాహ్యసుఖములే జీవితసారమని భావించును. సోమరి జీవితమంతయు సుఖస్వప్నములు కనుచూ క్రియాశూన్యుడై కాలయాపనము చేయుటయే పరమావధి అని భావించును. తమకు రావలసిన దానికన్నా మించిన దానిని గట్టిగా పట్టువాడు, తమ అవధికి వెనుదగ్గి ఉండువారునూ నిర్వాసితులవలెనుందురు. నీ భాగమును మించి ఎక్కువ తీసుకొనకు. నీవు ఇవ్వవలసిన దానిలో లేశమైనను దాచిపెట్టకూడదు. నిజమైన ప్రజాస్వామ్యములో ఆచరణయు, అర్చనయు కలిసిమెలసి ఉండును.

ప్రజాస్వామ్యము యొక్క లక్షణములను పరిశీలించుటలో ఇంకొక అడుగు ముందుకు వేద్దాము. విద్యా విషయమై సర్వశక్తిని, శ్రద్ధను కేంద్రీకరించుటయే దాని ప్రధానాంశములలో ఒకటి. క్రేన్ భట్టాచార్యుడు చమత్కారపూర్వకముగా ఇట్లా అన్నాడు: "విద్యావిహీనమైన ప్రజాస్వామ్యము గంభీర భావముతో కూడని చమత్కార వాక్కువంటిది". ప్రజాస్వామ్యమునకు నిరక్షరాస్యత పెద్ద ఉత్పాతము, అడ్డంకి. ప్రజాస్వామ్యములో పట్టుదలతో విద్యా వ్యాప్తిచేయుట వర్తమాన జీవితమునకు ప్రధానమైనది. పాఠశాలలకై వెచ్చించు ధనము కన్న హెచ్చుధనము రక్షకభటశాఖపై ఈ దినములలో వెచ్చించుట ఉత్తమనాగరకతకు సూచన కాదు. వివేకవంతులు మాత్రమే ప్రభుత్వములో పాల్గొనువారై విద్యమీద దృష్టి చక్కగా నిలువురోజు ఎవ్వటికైన రాగలదని ఒకానొక గాఢవిద్యాభిమాని పలికాడు.

– సశేషం ✧

# All India Brahmo Conference 2016 – A Report

**- Melanie P. Kumar**

Here is a short report on 2016 Brahmo Conference held in New Delhi.

The 2016 All India Brahmo Conference organized by the Delhi Brahmo Samaj on their premise was an unforgettable experience.

The Delhi Brahmo Samaj, under the leadership of its President, Mr. Sanjoy Chanda, supported by Secretary, Arup Das, Convenor of Organising Committee Ranabir Mitra, Debasish Guha Neogi, Sanjay Chakrabarti and a host of others including spouses, deserve kudos for their deft handling of the two-day event. Everything was meticulously planned including the fabulous stage backdrop, which I discovered was the brainchild of ad man, Debasish. The calm and unruffled manner in which the Samaj organizers conducted themselves is probably a lesson in Brahmoism for the rest of us.

After the flag-hoisting, the event was kicked off by the opening Upasana by the team from the Madhya Bharat Varshiya Brahmo Samaj, Indore.

This was followed by the Inaugural Function where the souvenir was released. Chief Guest Dr. Uma Tuli, Founder and Managing Secretary, Amar Jyoti Charitable Trust addressed the audience as did our very own Bombay Prarthana Samaj Member Dr. Malavika Nagarkar, also President of the All-India Brahmo Conference 2016. Saurav De, Secretary of the Brahmo Conference also played his part. Dr. Tuli gave an overview of her work with disabled children whose exhilarating performance of the Bhangra, including from wheel chairs, gave grist to Dr. Uma's message, "Mushkil hai par mumkin hai," translating as "Difficult but not impossible." It was good to hear about the

Delhi Brahmo Samaj's support to the trust and to note that the Conference bags were provided by Amar Jyoti. The Trust was thoughtfully provided space for a small stall on the premises of the Samaj for the two days of the Conference, exhibiting products made by the children.

The debates, talks, paper presentations were of a high quality and it warmed the heart to see the involvement of young people both for the talks and the compering. The discussion on "The Confluence of Religions," by representatives from Islam, the Brahmo Samaj, Ramakrishna Mission and the Christian Church stressed on the positive and unifying aspects of all religions, even as they raised questions about the role that religions can play.

Soul-stirring Brahmo Sangeet by various groups of singers, both from Delhi and Calcutta, were soothing to the soul as was the Brahmopasana conducted by Mr. Sanjoy Chanda accompanied by Mr. Sanjoy Sarkar and his team of singers.

The cultural programs on both the days took the participants to another level with the talent of the singers, dancers, musicians and theatre artistes. The play, "Court Marshal", had many of us on the edge of our seats with the powerful performances of the actors and the issues raised by the Director. On the last evening, the dance ballet on Raja Ram Mohun Roy by Anusree Bonnerjee (a Brahmo, who said she would take this ballet to other places too) and her troupe provided a neat summing up of the two days' deliberations.

The delicious food catered by Tapan was surely icing on the cake.

Issues that were raised:

The contributions of the Brahmo Samaj and its past glory came up time and again in the many discussions.

Also of importance came queries about how this can be dovetailed to suit present times. More time allotment for this discussion might have provided some clarity.

The inclusion and involvement of young people and the modus operandi for achieving this could also have been further delved into.

Opportunities for musical participation from non-Bengali groups also came up as a suggestion.

There was a slot for an Annual General Meeting of the All-India Conference. Some confusion prevailed over who could participate here. Delegates to the Delhi Conference were told that they were not eligible to be part of this AGM. In that case, who are the members who are entitled to participate in the AGM? It might be nice if the Brahmo Conference could be a bit more inclusive in this regard. ✧

---

# నేతాజీ సుభాష్ చంద్రబోస్

**- సిలువేరు సుదర్శన్**

జనవరి 23వ తేది నేతాజీ జయంతి, ఆ సందర్భాన అందరికి శుభాకాంక్షలు. నేతాజీ యొక్క హృదయం బాల్యం నుండియే పరుల దు:ఖము పట్ల ఆర్ద్రతతో నిండి ఉండేది. కళాశాలకు వెళ్ళేటప్పుడు అతడికి ఒక అత్యంత దుర్బలమైన వృద్ధురాలు యాచిస్తూ కనిపించేది. అటువంటి శిథిలమైన శరీరంతో యాచించే వృద్ధురాలి నిస్సహాయతను చూస్తూనే భారతమాత యొక్క ఈ సుపుత్రుడి మనస్సులో ఎంతో బాధ కలిగేది. అతడు ఆ వృద్ధురాలికి ఆర్థిక సహాయం చేయాలనుకొనేవాడు అయితే తండ్రి నుండి ధనాన్ని అడగలేదు. దానికి అతడికి ఒక ఉపాయం కలిగింది. అతడు ట్రామ్ బండిలో కళాశాలకు వెళ్ళడానికి బదులుగా ఇంటి నుండి కళాశాలదాకా కాలినడకన వెళ్ళడం మొదలు పెట్టాడు, అలా ప్రోగైన డబ్బును అతడు ప్రతీవారం ఆ వృద్ధురాలికి ఆర్థిక సహాయంగా ఇస్తూ ఉండేవాడు. అలా ఎన్నో నెలల

దాకా జరిగింది. తరువాత అతడి తండ్రికి మొత్తం విషయం తెలిసింది. సుభాష్ ఆ వృద్ధురాలి సహాయార్థం కాలినడకన వెళ్ళడం మానకోడు కాబట్టి ఆ తండ్రి తగిన ధనరాశిని ఆ వృద్ధురాలికి ఇచ్చాడు. ఈ విధంగా సుభాష్ చంద్రబోస్ యొక్క ఉద్దేశ్యం నెరవేరింది.

స్వాతంత్ర్యానికై ఉధృతంగా ప్రయత్నాలు చేయడం వలన నేతాజీ బ్రిటీషు ప్రభుత్వానికి పెద్ద సమస్యగా మారాడు. బ్రిటీషు ప్రభుత్వపు ఉన్నతాధికారులు అతడంటే పూర్తిగా భయపడసాగారు. అతడిని బంధించడానికి ఎన్నో ప్రయాసలు చేసినప్పటికీ ఫలితం లభించకపోవడంతో చివరికి ఆంగ్ల ప్రభుత్వము కుటిల నీతితో నేతాజీని మరియు అతడి సహచరులను న్యాయస్థానం ద్వారా రాజద్రోహం యొక్క అబద్ధపు ఆరోపణను మోపి దానిని ఋజువు చేయించి 6 నెలల కఠోర కారాగార శిక్షను విధింపజేయించడం జరిగింది.

ప్రజల యొక్క ఆక్రోశాన్ని శాంతింపజేయడానికి మరియు సుభాష్ చంద్రబోస్ పట్ల సానుభూతిని ప్రదర్శించడానికై ఉన్నత న్యాయస్థానము కుటిల నీతితో ఒక షరతును పెట్టింది. అదేమిటంటే సుభాష్ మరియు అతడి అనుచరులను విడిచిపెట్టడం జరుగుతుంది. అయితే ఆరు నెలలదాకా వారు ఎటువంటి రాజకీయ కార్యక్రమాలలో పాల్గొనకూడదు; కాని తన స్వాతంత్ర్య ప్రాప్తి యొక్క లక్ష్యానికి ఒక్క క్షణం కూడా దూరంగా ఉండడమనేది అతడికి నిప్పుల పైన నడవడంతో సమానంగా అనిపించేది. అలాంటిది 6 నెలల దాకా దూరంగా ఉండడాన్ని అతడెలా ఓర్చుకొనగలడు! నేతాజీ నిర్భయంగా జవాబిచ్చాడు: "నాకు ఈ షరతు ఎలా అనిపిస్తుందంటే ఎవరైనా వ్యక్తికి జీవించే అవకాశాన్నిచ్చి శ్వాసను తీసుకోకూడదన్నట్లుగా ఉంది. నేను ఎటువంటి రాజకీయ కార్యక్రమాలలో పాల్గొనకూడదు అనే ఈ షరతును నాకు ఒక వేళ 10 సంవత్సరాల శిక్ష తగ్గించినప్పటికి తిరస్కరిస్తాను".

అతడు జైలులో ఉండడానికి అంగీకరిస్తూ ఆంగ్లేయుల యొక్క వ్యర్థపు షరతును తిరస్కరించాడు. పూజ్యబాపూజి ఇలా అంటారు. "ఎవరైతే నిశ్చలంగా, దృఢంగా ఉంటాడో ఆ వ్యక్తి అన్ని రకాల పరిస్థితులను దాటుకొని తన లక్ష్యం దాకా చేరుకొనే తీరతాడు". జరిగింది కూడా అదే, కొన్ని రోజుల తర్వాత ప్రభుత్వం అతడిని విడుదల చెయ్యక తప్పలేదు. విడుదలైన కొన్ని రోజులలోనే కలకత్తా కార్పోరేషను భవనం వద్ద మొట్ట మొదటి సారిగా జాతీయ జెండాను ఎగరవేసి అతడు బ్రిటీషు ప్రభుత్వాన్ని ముక్కు మీద వ్రేలు వేసుకొనేలా చేశాడు.

కరుణ మరియు దృఢత్వం గుణాలను మనము అలవరచుకోవాలి.

✧

# BHAI PRAKASH DEVJI: THE SAGA OF A BRAHMO MISSIONARY IN PUNJAB

**- Dr. Sumanta Niyogi**

**Continuation…..**

Bhai Ramprakash then, along with another Devashram inmate, a Sikh Brahmo, Bhai Sunder Singh, went all the way to Calcutta from Lahore, met the most respected Brahmo Samaj leader Pandit Sivanath Sastri, who was happy to accommodate them at the Sadhan Ashram. It was a turning point in the liver of Prakashji and Sundarji. They found inner peace and spiritual bliss in the Sadhan Ashram. Prakashji accepted 'sadhan' (meditation) and 'seva' (service) as his objectives and became a very trusted disciple of Shastriji. He organised upasana and updesh sessions, conducted prachar work, kept accounts, and visited the families of suffering patients. One of the best days of his life was when he took 'diksha' from the venerable Maharshi Debendranath Tagore during the Maghotsava of the sadharan Brahmo Samaj on 24 January 1893. Prakashji and Sundarji, along with Harimohun Ghoshal, and sometimes Shastriji joining them, thoroughly toured eastern, northern and central India, and sometimes parts of

western India, delivering lectures in schools and colleges, conducting upasanas, giving upadesh, singing bhajans and kirtans, holding open sessions to acquaint people with the ideas and ideals of the Samaj. They thoroughly visited Punjab, Sind and Baluchistan. They used to tour every year covering nearly 1500 miles and had the chance to visit 70 towns and cities. In total they undertook 17 tours. And numerous small tours. My friends from Shimla and Indore will be pleased to know that he visited the cities several times and conducted upasanas. This in spite of the fact that he struggle with carbanchol and diabetis in the last two decades of his life. But he carried on his work for the Parmatma. He gave 'diksha' to many individuals including the venerable Bhai Sitaram, the founder of the Brahmo Samaj, Delhi. Mme Bose, wife of Babu Ananda Mohun Bose, a great Brahmo Leader and political personality earnestly requested him and Sundarji to help her in the rescue the fallen women in the red light areas of Calcutta, a dangerous undertaking which he boldly did and so Mme Bose was able to rescue many unfortunate girls from the dens of sin.

For propagating Brahmoism in north and north-western India, he brought out the journal 'Brahmo Pracharak' in Urdu and Gurumukhi. It contained articles and life sketches of Brahmo leaders. He translated writings printed in 'Brahmo Public Opinion' and Indian Messenger' for inclusion in the 'Brahmo Pracharak'. He also translated into Urdu Maharshi Debendranath's 'Brahmo Dharma' and 'Brahmo Dharma Beej'. He created history when he authored for the first time in Urdu the biographies of Buddha (Savaneh Umri Gautam Buddha) and Prophet Mohammed (Savaneh Umri Paigambar Mohammed).

He founded the Rawalpindi Brahmo Samaj and renovated the Lahore Brahmo Samaj. He served as bhai at the Sadhan Ashram at Patna, and was made the in-charge of Arrah Sadhan Asham by Sastriji. Satish Chandra Chakraborty, Rajanikanto Guha and Hemchandra Sarkar were the bhais at Patna Sadhan Ashram and the life was so hard that sometimes they worked without two square meals. Yet they did not lose faith in Parameshwar. One of his oft-spoken counsel used to be "Pray God with all your heart and soul; talk with him, tell him of your worries. He will certainly reply, which will come to you through inner voice," Again he used to say, "one can lie to everyone, even father and spouse. But you cannot lie to God as he is keenly watching each of our acts," He emphasized on firstly, satya-prem (truth and love) and punya-jeevan (pure life); secondly, paap-mukti (freedom from sin); thirdly, santosh or santushti (satisfaction); and lastly, Ishwar – aashirbad (blessings of God).

He eventually passed away in 1914 when he was unable to fight further with carbancol and diabetis, which devastated his physique. He remembered his pious mother and God at the point of death. He uttered, "My mother, I have ended my journey, now I shall come to you" and then he prayed to God. "Hey Parmatma you kept me at your feet during my lifetime, kindly keep me at your feet after death".

✧

# MESSAGE

Sri Ravi sankar Banda garu,
Namaskars.

In Dharma sadhani January 2017, it is hearteing to read the saga of a Brahmo samaj missionary in punjab, namely Bhai prakash devji. Thanks are due to author Dr. sumanta niyogi for enlightening to us, as well as the editor for publishing it.

Siluveru sudharshan,
Bhagya nagar.

---

## సమాజ వార్తలు

**హైదరాబాద్, 22 జనవరి:**

187వ మాఘోత్సవం దక్కన్ బ్రహ్మసమాజ మందిరంలో జరుపబడింది. మాఘోత్సవం ప్రాముఖ్యత వివరింపబడింది. ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమం జరిగింది. శ్రీ ప్రబీర్ పాల్ కుటుంబ సభ్యులతో హాజరయినారు. ఆయన కలకత్తా నివాసి. తర్వాత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచనపోటీ నిర్వహించడమైనది. 4 పాఠశాలల నుంచి 17 మంది హాజరైనారు. విషయం: "జాతి నిర్మాణంలో యువత పాత్ర, బాధ్యత".

**హైదరాబాద్, 26 జనవరి:**

67వ భారత గణతంత్ర దినోత్సవం సమాజ మందిరంలో ఘనంగా జరుపబడింది. సీనియర్ బ్రాహ్మో శ్రీ సిలువేరు సుదర్శన్ గారు జాతీయపతాకావిష్కరణ గావించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పించారు. వక్తృత్వ పోటిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేయడమైనది.

**హైదరాబాద్, 31 జనవరి:**

ప్రముఖ బ్రహ్మసమాజ ఆచార్యులు శ్రీ పి. సీతారామ బ్రహ్మంగారి 9వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించడమైనది. వారు, బహుముఖ ప్రజ్ఞావంతులు. బ్రహ్మధర్మవ్యాప్తికి ఆయన చేసిన సేవ అమూల్యం. అనేక చిన్న చిన్న పుస్తకాల ద్వారా అందరికి బ్రహ్మ ధర్మసిద్ధాంతాలపై ఆసక్తి కలిగించారు. ధర్మ సాధని పత్రికను పునరుద్ధరించి 11సం॥ లు గౌరవ సంపాదకునిగా పత్రికను అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా వారి కుమార్తె డా॥ జ్యోత్స్నాఇలియాస్ (పూర్వసంపాదకురాలు) ధర్మసాధని పత్రికను జనవరి సంచిక స్పాన్సరర్‌గా రూ॥ 10,000 అందచేశారు. అందులకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాము.

**హైదరాబాద్, 18 ఫిబ్రవరి :**

ప్రముఖ బ్రహ్మసమాజ ఆచార్యులు, బ్రహ్మధర్మప్రచారకులు, ఆంధ్రబ్రహ్మ సమాజ పూర్వాధ్యక్షులు, డా॥ జి. లక్ష్మీపతి గారి 93వ జన్మదినం సందర్భంగా వారి దివ్యస్మృతిని సమాజమందిరంలో ఘనంగా నివాళి అర్పించడమైనది. వారు బ్రహ్మధర్మవ్యాప్తికి, ధర్మసాధని పత్రిక పునరుద్ధరణకు ఆచార్య శ్రీ సీతా రామ బ్రహ్మంగారితో కలసి చేసిన అవిరాళ కృషిని వివరించడమైనది. 14 సంవత్సరములు పత్రిక సంపాదకునిగా వారు అత్యుత్తమ విలువలతో నిర్వహించిన తీరు శ్లాఘనీయం. వారి దివ్యస్మృతికి నివాళి.

---

## విరాళములు

| తేది | దాతపేరు | సొమ్ము | సందర్భము |
|---|---|---|---|
| 01.11.16 | శ్రీ సిలువేరు సుదర్శన్ | 348/- | 1. కుమార్తె శ్రీమతి గుండేటి భారతి గారి 49వ జన్మదినం (జనవరి 7)<br>2. కుమార్తె గుండేటి భారతి, చక్రధర్ గార్ల 29వ వివాహ వార్షికోత్సవం (జనవరి 25)<br>3. ప్రథమ పుత్రుడు శ్రీ మధుసూదన్ గారి 47వ జన్మదినం(జనవరి 31) |

| | | | |
|---|---|---|---|
| 01.1.17 | శ్రీ సిలువేరు సుదర్శన్ | 232/- | 1. మామచౌటి ముత్తన్నగారి 11వ వర్ధంతి (మార్చి 15)<br>2. ధర్మపత్ని శ్రీమతి ముక్తా 64వ జన్మదినం (మార్చి 16) |
| 31.01.17 | డా॥ జ్యోత్స్నా ఇలియాస్ | 10,000/- | 1. తండ్రిగారు ఆచార్య శ్రీ.పి. సీతారామ బ్రహ్మం గారి 9వ వర్ధంతి సందర్భంగా జనవరి 17 పత్రిక స్పాన్సర్‌షిప్ విరాళం |

వీరికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

✦

**ధర్మసాధని పత్రికలో నూతనముగా సభ్యత్వము తీసుకున్న పాఠకుల వివరములు**

| **పాఠకుని పేరు:** | **పాఠకుని ఊరు:** |
|---|---|
| 1. ఓ. కృపాళు | హిమాయత్ నగర్ |
| 2. కాళిదాసు విజయ శర్మ | కావలి |
| 3. వెంకటేశ్వర్లు | హస్మత్ పేట్ |
| 4. చంద్రజ్యోతి | చిక్కడ్ పల్లి |

## పాఠకుల అభిప్రాయములు

1. నేను మొదటిసారిగా ధర్మసాధని జనవరి 2017 సంచికను మా బంధువుల ఇంట్లో చదివాను. సంపాదకీయం చాలా బాగుంది.

– ఓ. కృపాళు

2. ధర్మసాధనిలో ప్రచురితమైన యజుర్వేదములోని 40వ అధ్యాయము నందు గల శ్లోకాలు చాలా బాగున్నాయి. వాటిని సంకలనం చేసి పుస్తకంగా విడుదల చేయడం ఎంతో అభినందనీయం. ధర్మసాధని పత్రికలో ప్రచురితమవుతున్న కందుకూరి వీరేశలింగం పంతులు గారి రచనలు ఎంతో బాగున్నాయి, వాటిని ప్రచురించుచున్నందుకు ధన్యవాదాలు. సంపాదకీయంలో వేదములను గురించి తెలుపుతున్న విధానం ఎంతో బాగుంది.

– బి. చంద్రశేఖర్

**గమనిక:** ధర్మసాధనిలో గత రెండు సంవత్సరాలుగా ప్రచురింపబడుతున్న యజుర్వేదములోని 40వ అధ్యాయం నవంబర్ 2016 సంచికతో పూర్తి అయింది. ఈ శ్లోకాలను సంకలనం చేసి పుస్తకరూపంలో ప్రచురించాము. వాజసనేయ సంహిత పేరుతో ప్రచురించబడిన ఈ పుస్తకం ఉచితముగా లభ్యమగుచున్నది. ఆసక్తి గలవారు ఈ పుస్తకం కొరకు క్రింది అడ్రస్‌కుగానీ, ఫోన్ నెంబర్‌లకు గానీ లేదా Email కు గాని సంప్రదించగలరు.

**Note:** The publication of Yajurvedam 40th chapter which was being published since last 2 years has been completed with november 2016 addition. Those slokas are collected and published in the form of a book titled "Vajasaneya Samhitha" is available free of cost. People interested in this book can contact us through address, phone numbers or email address mentioned below.

Hyderabad Dakkan Brahma Samaj Mandir, Hanuman Takedi, Abids, Hyderabad - 500001, E-mail: info@dharmasadhani.org, Phone: 07093927442, 07093927443.

**గమనిక : గత సంచికలో ప్రారంభించిన అగ్నిసూక్తము యొక్క కొనసాగింపు భాగాన్ని ఈ సంచికలో స్థలాభావము వలన ప్రచురించలేకపోతున్నాము.**